


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



కస్తూరి రంగన్ మరణం

**దేశానికి తీరని లోటు**

ఆయన మరణంపట్ల
సీఎం చంద్రబాబు విచారం

3

# దేశ భద్రతే లక్ష్యం!


- ఉగ్రవాదంపై పోరులో అండగా ఉంటాం
- ఏపీ ప్రభుత్వం, ప్రజలు మీ వెంటే..
- కేంద్రానికి సీఎం చంద్రబాబు సంఘీభావం
- రాజధాని పనుల పున:ప్రారంభానికి ప్రధానికి ఆహ్వానం

2



## ఇక 'మత్స్యకారుల సేవలో'..

- శ్రీకాకుళం జిల్లాలో కొత్త పథకానికి శ్రీకారం
- సీఎం చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభం
- వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయం
- ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ.20,000 అందజేత
- 1,29,178 కుటుంబాలకు రూ.258 కోట్ల లబ్ది
- మరో ఎన్నికల హామీని నెరవేర్చిన కూటమి సర్కారు



- వివరాలు 2 లో..

## అమాయకులపై ఉగ్రదాడులు అమానుషం

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ఆవేదన
- పహల్గాం మృతుడు చంద్రమౌళి పార్థివదేహానికి నివాళి



- వివరాలు 4 లో..

## కస్తూరి రంగన్ మృతి దేశానికి తీరని లోటు

- మంత్రి లోకేష్ సంతాపం

4



## తలసేమియా బాధితులకు భరోసా

- మే 8న విశాఖలో తలసేమియా రన్
- ప్రమో విడుదల చేసిన భువనేశ్వరి

3

## ఆర్థిక రాజధాని ప్రమాణాలతో విశాఖ

- మాస్టర్‌ప్లాన్ రోడ్లు, ప్రాజెక్టులు పట్టాలెక్కించాలి
- డీఆర్సీలో మంత్రి డోలా



6

# మాతృభూమిపై మమకారంతో వస్తే విషప్రచారమా?

- వైసీపీ ఆరోపణలపై ఉర్సా క్లస్టర్స్ ప్రమోటర్ హరీష్ కోయా ఆవేదన
- విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం
- మా సంస్థకు 100 మిలియన్ డాలర్లకు పైగా నెట్ వర్త్
- సొంత రాష్ట్రంపై ప్రేమ, ప్రభుత్వ విధానాలు నచ్చి ముందుకొచ్చాం
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా నిర్దేశిత గడువులోగా ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం

4



## పహల్గాం హంతకులను గుర్తించి కాల్చి పారేయాలి

- పాకిస్తాన్ దుశ్చర్యను భారతీయులందరూ ఖండించాలి
- కులం,మతం పేరు చెప్పి చంపడం నీచాతి నీచం
- ఉగ్రదాడిపై తీవ్రంగా స్పందించిన మైనారిటీ మంత్రి ఫరూక్



- వివరాలు 4 లో..

## జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు వేగవంతం

- నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలి
- రైల్వేకు గ్రీన్ ఫీల్డ్ పోర్టుల అనుసంధానం
- టాస్క్‌ఫోర్స్ కమిటీ సమీక్షలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

- వివరాలు 7 లో..

## పెట్టుబడులు అడ్డుకుంటే తరిమికొడతాం

- జగన్, ఆయన ముఠాకి ఎంపీ కేశినేని చిన్ని హెచ్చరిక
- ఎన్నారైలు ముందుకొస్తుంటే తట్టుకోలేక దుష్ప్రచారం
- ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ అసత్య ఆరోపణలు
- సూట్‌కేస్ కంపెనీల చరిత్ర జగన్‌దే
- ఎన్నారైలు అధైర్యపడద్దు, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది




5

## ఏపీకి పెట్టుబడులు రాకుండా వైసీపీ కుట్రలు

- అందుకే మాపై నిరాధార ఆరోపణలు, తప్పుడు ప్రచారం
- కష్టపడి పైకొచ్చాం, పదిమందికి ఉపాధి కల్పించడమే మాకు తెలుసు
- షెల్ కంపెనీలు, బినామీ బాగోతాలు మాకు తెలియవు
- రాష్ట్ర యువతకు ఉద్యోగాలు కల్పించాలని వస్తుంటే బండలేస్తారా?
- తప్పుడు ప్రచారాలపై చట్టపరమైన చర్యలు
- ఉర్సా క్లస్టర్స్ సహ-వ్యవస్థాపకుడు సతీష్ అబ్బూరి బహిరంగ ప్రకటన

3



చైతన్యరథం

# దేశ భద్రతే లక్ష్యం!

- ఉగ్రవాదంపై పోరులో అండగా ఉంటాం
- ఏపీ ప్రభుత్వం, ప్రజలు మీ వెంటే..
- కేంద్రానికి సీఎం చంద్రబాబు సంఘీభావం
- రాజధాని పనుల పున:ప్రారంభానికి ప్రధానికి ఆహ్వానం



న్యూఢిల్లీ (చైతన్య రథం): ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ప్రభుత్వం అండగా నిలుస్తారని, ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పేలా కేంద్రం తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోదీతో అన్నారు. పహల్గాంలో జరిగిన భయంకరమైన ఉగ్రదాడి తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈమేరకు తన సంఘీభావాన్ని తెలిపారు. ఉగ్రవాదులది పిరికిపంద చర్య అని, హింసను ఖండిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు. పహల్గాం బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తామని తెలిపారు. భారతదేశ భద్రతను కాపాడే విషయంలో మోదీ నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని సంఘీభావం తెలిపారు.

## రాజధాని అభివృద్ధి పనులు వివరించిన సీఎం

మే 2న చేపట్టే రాజధాని పనుల పున:ప్రారంభానికి ప్రధాని నరేంద్రమోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. అమరావతిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధాని, రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని... ఇందుకోసం మియావాకి విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

పనులు పున:ప్రారంభించే కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధానమంత్రి అంగీకారం తెలిపారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతిని, ఆర్ఐఎన్ఎల్ గురించి ప్రధానికి సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఆమోదం తెలిపినందుకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌టీపీసి, ఆర్సెలర్ మిటల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు మద్దతు, అలాగే బీపీసీఎల్ రిఫైనరీ మంజూరు విషయంలోనూ ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు. ఆరామ్‌కో భాగస్వామ్యాన్ని ఖరారు చేయడంతో అదనపు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈసారి రాష్ట్ర పర్యటనలో శ్రీశైలం కూడా సందర్శించాలని నరేంద్రమోదీని చంద్రబాబు కోరారు.

# ఇక 'మత్స్యకారుల సేవలో'..

- శ్రీకాకుళం జిల్లాలో కొత్త పథకానికి శ్రీకారం
- సీఎం చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభం
- వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయం
- ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ.20,000 అందజేత
- 1,29,178 కుటుంబాలకు రూ.258 కోట్ల లబ్ధి
- మరో ఎన్నికల హామీని నెరవేర్చిన కూటమి సర్కారు

అమరావతి (చైతన్య రథం) రాష్ట్రంలో సంక్షేమ పాలన సూపర్ స్పీడ్‌లో దూసుకుపోతోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లోనే ఎన్నికల హామీలు ఒకొక్కటి నెరవేరుస్తూ ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంటోంది. పింఛన్ల పెంపునుంచి అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం వరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. ఇప్పుడు కొత్తగా మరో పథకానికి శ్రీకారం చుడుతోంది. మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకునేలా 'మత్స్యకారుల సేవలో...' పేరిట సాయం అందించనుంది. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజులపాటు సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకూడదని ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ.20,000 ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. రేపు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్లపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'మత్స్యకారుల సేవలో...' పథకాన్ని ప్రారంభించనున్నారు. దీంతో 12 తీర ప్రాంత జిల్లాల్లో సముద్ర వేటపై జీవిస్తున్న 1,29,178 కుటుంబాలకు ఆర్థికంగా రూ.258 కోట్ల ప్రయోజనం చేకూరుతోంది. కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు, ఆక్వా రంగానికి ఎప్పుడూ అండగా ఉంటుందన్న నమ్మకాన్ని ఈ పథకాన్ని తిరిగి ప్రవేశ పెట్టడం ద్వారా నిజం చేసింది.

### ఇచ్చిన మాట నిలబెట్టుకుంది

వేట విరామ సమయంలో గత ప్రభుత్వం ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ.10,000 మాత్రమే ఇచ్చింది. ఎన్నికల ఏడాదిలో అది కూడా ఇవ్వలేదు. 2 నెలలపాటు సముద్రంలో వేటకు వెళ్లకుండా, విరామం ఇవ్వడంతో మత్స్యకార కుటుంబాలకు ఆర్థికంగా ఇబ్బందికరమైన పరిస్థితి తలెత్తింది. దీనిని అర్థం చేసుకుని ఎన్నికలకు ముందే మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచుతామని ఎన్డీఏ కూటమి మ్యానిఫెస్టోలో చెప్పింది. నాడు మాట ఇచ్చినట్టుగానే... నేడు దానిని నెరవేర్చింది.

### మత్స్యకారులకు ఆర్థిక సాయం ప్రవేశ పెట్టింది చంద్రబాబే

రాష్ట్ర విభజన అనంతరం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ ప్రభుత్వం వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు తొలిసారిగా భృతిని ప్రవేశ పెట్టింది. 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టింది. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చింది. మత్స్యకారుల పిల్లలకు ప్రత్యేకంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 6 రెసిడెన్షియల్ పాఠశాలు ఏర్పాటు చేసింది.

### 10 నెలల పాలనలో మరింత సాయం

2024లో మళ్లీ అధికారంలోకి వచ్చినతర్వాత కూటమి ప్రభుత్వం ఆక్వారంగం అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వచ్చింది. స్వర్ణాంధ్ర-2047 విజన్ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఆక్వా రంగాన్ని గ్రోత్ ఇంజిన్‌గా ఎంచుకుంది. రాష్ట్రంలో 68,396మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు ఇస్తోంది. 18నుంచి 60 ఏళ్లలోపు వయసున్న మత్స్యకారులు... చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తోంది. ఇప్పటికే గతేడాది చనిపోయిన 63 మంది మత్స్యకారుల కుటుంబాలకు సాయం అందించింది. మరో 80 కుటుంబాలకు త్వరలోనే సాయం చేయనుంది. ఈ ఏడాది ఇందుకోసం రూ.8 కోట్లు కేటాయించింది.

### డీజిల్‌పై రూ.9 సబ్సిడీ



వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తోంది. మెకనైజ్డ్ బోట్లకు నెలకు 3,000 లీటర్లు, మోటరైజ్డ్ బోట్లకు నెలకు 300 లీటర్ల వరకు డీజిల్‌పై సబ్సిడీ అందిస్తోంది. ఈ ఏడాది అర్హత ఉన్న 23,062 బోట్లకు డీజిల్ సబ్సిడీ కోసం రూ.50 కోట్లు కేటాయించింది. మెకనైజ్డ్ బోట్లపై వేటకు వెళ్తున్న మత్స్య సోదరుల రక్షణ కోసం 3 నెలల్లో 4,484 బోట్లలో టూ వే కమ్యూనికేషన్ వ్యవస్థ తీసుకురానుంది. సాగర్‌మాల పథకం కింద రూ.97 కోట్లతో పులికాట్ సరస్సు దగ్గర చేపట్టే ప్రాజెక్టుతో ఆ ప్రాంతంలోని 20 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది.

### కొత్తగా 9 ఫిషింగ్ హార్బర్లు.. 7 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు..

రూ.1,961 కోట్లతో కొత్తగా 9 ఫిషింగ్ హార్బర్లను రెండు దశల్లో రాష్ట్రంలో నిర్మిస్తోంది. అలాగే, వీటికి అదనంగా రూ.199 కోట్లతో 7 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు కూడా సిద్ధం చేస్తోంది. మత్స్యకార కుటుంబాలకు ఉపకరించేలా బాపట్ల జిల్లా నిజాంపట్నంలో ఆక్వా పార్క్‌ను రూ.88 కోట్లతో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఆక్వాకల్చర్‌కు యూనిట్ విద్యుత్‌కు రూ.1.50కే సరఫరా చేస్తోంది. 68,134 సర్వీస్ కనెక్షన్లకు రూ.1,187 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇలా ఎన్నో కార్యక్రమాలు మత్స్యకారుల సంక్షేమం కోసం చేపడుతోంది.

### 10 నెలల్లో ఎన్నో మంచి కార్యక్రమాలు

పింఛన్ల మొత్తాన్ని రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచడమే కాకుండా... దేశంలో అత్యధిక మందికి పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఏపీ ఘనత సాధించింది. ప్రతీ నెలా 64 లక్షల మందికి పైగా పెన్షన్లు ఇస్తోంది. ఇందుకు నెలకు సుమారు రూ.2,700 కోట్లు ఖర్చు చేస్తోంది. పెన్షన్ తీసుకుంటూ భర్త చనిపోతే భార్యకు తక్షణం పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం. ఇలా దాదాపు 90 వేలమందికి కొత్తగా పెన్షన్లు ఇచ్చేందుకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలైంది.

- దీపం-2 కింద కోటికి పైగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల సరఫరా.
- ఉచిత ఇసుక సరఫరా వల్ల పేదలకు లబ్ధి.., నిర్మాణ రంగానికి ఊతం...
- ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ.
- 16,347 ఉపాధ్యాయ నియామకాలకు డిఎస్సీ నోటిఫికేషన్ జారీ
- డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు.
- 8,427 పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవవేతనం.
- అర్చకుల జీతాలు రూ.10,000 నుంచి రూ.15,000కు పెంపు.
- దూపదీప నైవేద్యం కింద ఆలయాలకు ఆర్థిక సాయం రూ.5 వేల నుంచి రూ.10వేలకు పెంపు.
- ఉపాధి కోసం చూస్తున్న వేద విద్యార్థులకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి.
- రాష్ట్రంలోని దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనాన్ని రూ.20,000 నుంచి రూ.25,000కు పెంపు.
- దేవాలయ బోర్డుల్లో బ్రాహ్మణులు, నాయీబ్రాహ్మణులకు చోటు.
- నూతన వక్ఫ్ బోర్డు ఏర్పాటు. ఇమామ్‌లకు రూ.10 వేలకు, మౌజన్‌లకు రూ.5 వేలకు గౌరవ వేతనాల పెంపు.
- రాష్ట్రంలో 200కు పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు.
- చెత్త పన్ను రద్దు - చేనేతలకు జీఎస్టీ ఎత్తివేత.
- గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు.
- రూ.25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా
- వాట్సప్ ద్వారా 250కి పైగా సేవలు.
- ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు అదనంగా రూ.20 వేల సబ్సిడీతో సోలార్ రూఫ్‌టాప్
- త్వరలో ఆదరణ-3, తల్లికి వందనం, అన్నదాత పథకాల అమలు.

# ప్రధానిని ఆహ్వానించా

## - సీఎం బాబు



అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతి పునఃనిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించడం ఆనందంగా ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'అమరావతి పునఃప్రారంభమవుతోంది. మన ప్రజా రాజధాని నిర్మాణం త్వరలో తిరిగి ప్రారంభమవుతుంది. ఆశను పునరుద్ధరించి, మన రాష్ట్రం సంపన్న భవిష్యత్తువైపు ప్రయాణంలో ఒక చారిత్రాత్మక మైలురాయిని సూచిస్తుంది. ఈ ప్రత్యేక క్షణాన్ని స్మరించుకోవడానికి మరియు అభివృద్ధి యొక్క కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడానికి అమరావతిలో మాతో చేరాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీజీకి శుక్రవారం హృదయపూర్వక ఆహ్వానం అందించాను. మన రాజధాని నగరం కోసం ప్రధానమంత్రి తన దార్శనిక సూచనలను పంచుకున్నారు మరియు ప్రపంచస్థాయి రాజధానిని నిర్మించడానికి సహకరిస్తామన్నారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లోని కీలక అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కూడా ఆయనకు వివరించాను. కేంద్ర ప్రభుత్వం నిరంతర మద్దతు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపాను' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# కస్తూరి రంగన్ మరణం దేశానికి తీరని లోటు

## ఆయన మరణంపట్ల సీఎం చంద్రబాబు విచారం

అమరావతి (చైతన్య రథం): కస్తూరి రంగన్ మరణం దేశానికి, ప్రపంచ శాస్త్రీయ సమాజానికి తీరని లోటని సీఎం చంద్రబాబు నాయుడు నివాళి ప్రకటించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ 'డాక్టర్ కె. కస్తూరిరంగన్ అద్భుతమైన శాస్త్రవేత్త. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్‌గా, తొమ్మిదేళ్ల భారతదేశ అంతరిక్ష కార్యక్రమాలను విజయవంతంగా నడిపించి, ఆ రంగంలో చెరగని ముద్ర వేశారు. ఆయన రచనలు అంతరిక్షానికిమించి విస్తరించాయి. సైన్స్, విద్యావేత్తగా, భారతదేశంలో అభ్యాస భవిష్యత్తును రూపొందించే జాతీయ విద్యా విధానం 2020ని రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అత్యంత గౌరవనీయమైన శాస్త్రవేత్త మరియు పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ కస్తూరిరంగన్ భారతదేశపు అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతరిక్ష ఆధారిత హైఎనర్జీ ఆస్ట్రోనమీ అబ్జర్వేటరీని నిర్వహించారు. ఇది ఆయన నాయకత్వంలో ఒక మైలురాయి. అలాంటి గొప్ప శాస్త్రవేత్త కస్తూరి రంగన్ మరణం దేశానికి, ప్రపంచ శాస్త్రీయ సమాజానికి తీరని లోటు. ఆయన ఆత్మ శాంతించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబం,



స్నేహితులు మరియు సహచరులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని పేర్కొన్నారు.

# చెరువుల పూడిక మట్టి క్యూబిక్ మీటర్ రూపాయికే రైతులకు

## - మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి (చైతన్యరథం): రైతుల అవసరాల కోసం చెరువుల్లో పూడిక తీసిన మట్టిని, క్యూబిక్ మీటర్ 1 రూపాయికే, రైతులకు సరఫరా చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అనుమతించారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. దీనితో చెరువుల్లో పూడిక తీయడంతో పాటు, రైతుల పంటపొలాలకు సారవంతమైన మట్టి కూడా లభిస్తుందన్నారు. విజయవాడ జలవనరుల క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ ఉన్నతాధికారులతో శుక్రవారం మంత్రి సమీక్ష నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 6 ఏళ్ళ నుండి సీఈ స్థాయి నుండి, కింది స్థాయి ఏఈఈ ఉద్యోగుల వరకు, పదోన్నతులకు నోచుకోని, 466 మందికి పదోన్నతులు కల్పించామన్నారు. అదేవిధంగా సాగునీటి నిర్వహణలో అత్యంత కీలకమైన లష్కర్లకు గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ఏడాది జీతం బకాయిల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.9 కోట్ల 57 లక్షలు విడుదల చేసారని తెలిపారు. ప్రాధాన్యతా ప్రాజెక్టుల్లో పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, ఈఎన్సీ ఎం. వెంకటేశ్వరరావు, ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేంద్రంవెంటే ఏపీ

## ఉగ్రదాడిపై పోరుకు రాష్ట్రం సంఘీభావం

అమరావతి (చైతన్య రథం): ఉగ్రవాదుల పీచమణిచే పోరాటంలో కేంద్రానికి ఏపీ అండగా ఉంటుందని సీఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ 'శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీజీని కలిశాను.

ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి సంఘీభావం ప్రకటించాను. పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడి దేశాన్ని తీవ్ర వేదనకు గురిచేసింది. ఇటువంటి పిరికిపంద హింసను ఎంత ఖండించినా సరిపోదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ప్రజలు బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తారు. భారతదేశ భద్రతను కాపాడటంలో ప్రధాని మోదీజీ నిర్ణయాత్మక నాయకత్వానికి మేము పూర్తి మద్దతు ఇస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాము' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఏపీకి పెట్టుబడులు రాకుండా వైసీపీ కుట్రలు

- అందుకే మాపై నిరాధార ఆరోపణలు, తప్పుడు ప్రచారం
- కష్టపడి పైకొచ్చాం, పదిమందికి ఉపాధి కల్పించడమే మాకు తెలుసు
- షెల్ కంపెనీలు, బినామీ బాగోతాలు మాకు తెలియవు
- రాష్ట్ర యువతకు ఉద్యోగాలు కల్పించాలని వస్తుంటే బండలేస్తారా?
- తప్పుడు ప్రచారాలపై చట్టపరమైన చర్యలు
- ఉర్సా క్లస్టర్స్ సహ-వ్యవస్థాపకుడు సతీష్ అబ్బూరి బహిరంగ ప్రకటన



అమరావతి (చైతన్యరథం): ఏపీకి పెట్టుబడులు రాకుండా అడ్డుకునే కుట్రలో భాగంగానే తమ సంస్థపై వైసీపీ నాయకులు, సాక్షి మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఉర్సా క్లస్టర్స్ సహ-వ్యవస్థాపకుడు సతీష్ అబ్బూరి స్పష్టం చేశారు. సొంత రాష్ట్రంపై అభిమానంతో విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చిన తమపై వైసీపీ నాయకులు, సాక్షి మీడియా గత కొన్ని రోజులుగా చేస్తున్న నిరాధార ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. దీనిపై స్పష్టత ఇచ్చేందుకు శుక్రవారం ఒక వీడియో సందేశం విడుదల చేశారు. వైసీపీ నేతలు, సాక్షి మీడియా ఆరోపిస్తున్నట్లుగా తాను కానీ, తన భార్య కానీ 21st Century Investments and Properties Pvt. Ltd.లో ఎలాంటి పదవులు చేపట్టలేదు, ఎటువంటి వ్యాపార కార్యకలాపాల్లోనూ పాల్గొనలేదని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1995 నుండి తాను అమెరికాలో స్థిరపడ్డానన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన అమెరికన్ కంపెనీల్లో వివిధ హోదాల్లో పనిచేసి ఏఐ, డేటా మేనేజ్‌మెంట్ వంటి వాటిల్లో అపారమైన అనుభవం సాధించానన్నారు. గత పదేళ్లుగా యూఎస్ మార్కెట్‌లో ఎంట్రప్రెన్యూర్‌గా తన వ్యాపారాలను విస్తరించుకుంటూ ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించానని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి జన్మభూమికి సేవ చేద్దామనే సదుద్దేశంతో వస్తుంటే ఎన్ఆర్ఐలను అవమానించే విధంగా తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగే విధంగా వైసీపీ నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టపడి పైకొచ్చాం.. పదిమందికి ఉపాధి కల్పించడమే మాకు తెలుసు. షెల్ కంపెనీలు పెట్టడం, నిధులు తరలించడం, బినామీల బాగోతాలు మాకు తెలియదు. మాజీ ఎంపీ కేశినేని నాని నాపై చేసిన ఆరోపణలకు ఆధారాలు ఏమైనా ఉంటే చూపించాలి. లేకుంటే నిరాధార ఆరోపణలను బహిరంగంగా వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని సతీష్ అబ్బూరి డిమాండ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# నేడు ఉత్తరాంధ్రకు ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో పర్యటించనున్నారు. శనివారం ఉదయం విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి విశాఖకు, అక్కడినుంచి హెలికాప్టర్‌లో శ్రీకాకుళం జిల్లాకు సీఎం చంద్రబాబు చేరుకుంటారు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ప్రజాప్రతినిధులతో సమావేశమవుతారు. బుడగట్లపాలెంలో అమ్మవారిని దర్శించుకుని.. అక్కడే మత్స్యకారులను కలుస్తారు. సమీపంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్ద స్టాళ్లను పరిశీలించి -ప్రజావేదికపై 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. కార్యక్రమం అనంతరం స్థానిక పార్టీ క్యాడర్‌తో సమావేశం నిర్వహించి.. హెలికాప్టర్ ద్వారా విశాఖకు చేరుకుంటారు. విశాఖ ఆంధ్ర యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమానికి హాజరవుతున్న సీఎం చంద్రబాబు.. కార్యక్రమం అనంతరం ప్రత్యేక విమానంలో తిరిగి విజయవాడకు చేరుకుంటారు.

# తలసేమియా బాధితులకు భరోసా

**- మే 8న విశాఖలో తలసేమియా రన్**

**- ప్రోమో విడుదల చేసిన భువనేశ్వరి**

విజయవాడ (చైతన్యరథం): తలసేమియా బాధితుల కోసం మే 8న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్ నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. తలసేమియా రన్ ప్రోమోను విజయవాడలో శుక్రవారం ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓ గొప్ప లక్ష్యం కోసం తలసేమియా రన్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో పాల్గొని తలసేమియా బాధితులకు అండగా ఉందామన్న భరోసా కల్పిద్దామని పిలుపునిచ్చారు. ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, విపత్తు నిర్వహణ, ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలు చేస్తున్నాం.

చాలా మందికి తలసేమియా వ్యాధి గురించి అవగాహన ఉండదు. ఈ వ్యాధి బాధితుల కోసం 25 పడకలతో తలసేమియా సెంటర్ ప్రారంభించాం.

ఈ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి నెలా రక్త మార్పిడి చేయాలి. మనం చేసే గొప్ప సేవ రక్తదానమే. అందరూ 4 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి. తలసేమియా బాధితుల కోసం ఈ రన్‌లో పాల్గొని వారికి భరోసా కల్పిద్దాం. ఒక్క పరుగు వంద జీవితాల్లో వెలుగునిస్తుందని భువనేశ్వరి అన్నారు.



## కస్తూరి రంగన్ మృతి

# దేశానికి తీరని లోటు

**- మంత్రి లోకేష్ సంతాపం**

అమరావతి (చైతన్యరథం): ఇస్రో మాజీ ఛైర్మన్ కె.కస్తూరిరంగన్ (84) కన్ను మూశారన్న వార్త తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. భారత అంతరిక్ష పరిశోధనా రంగంలో విశేష సేవలు అందించిన కస్తూరి రంగన్ మృతి దేశానికి తీరనిలోటు అన్నారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో ఛైర్మన్‌గా ఉన్న కస్తూరిరంగన్... పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. 2020 జాతీయ విద్యావిధానం రూపకల్పన కమిటీ ఛైర్మన్‌గా విశేష సేవలందించారని గుర్తు చేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన కస్తూరిరంగన్ పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ వంటి ఎన్నో పురస్కారాలు అందుకున్నారన్నారు. కస్తూరి రంగన్ స్మృతికి ఘన నివాళులు అర్పిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు.

## పహల్గాం హంతకులను గుర్తించి కాల్చి పారేయాలి

- పాకిస్తాన్ దుశ్చర్యను భారతీయులందరూ ఖండించాలి
- కులం, మతం పేరు చెప్పి చంపడం నీచాతి నీచం
- ఉగ్రదాడిపై తీవ్రంగా స్పందించిన మైనారిటీ మంత్రి ఫరూక్




అమరావతి (చైతన్యరథం): కాశ్మీర్‌లోని పహల్గాంలో దారుణ మారణకాండ సృష్టించిన ఉగ్రదాడిపై రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తీవ్రంగా స్పందించారు. పహల్గాంలో అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులను గుర్తించి కాల్చి పారేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ దేశంలో పుట్టిన ప్రతి భారతీయుడు పహల్గాంలో జరిగిన దుశ్చర్యను ఖండించాలని, దారుణాతి దారుణంగా అరాచకం సృష్టించిన ఉగ్రవాదులకు నిలయమైన పాకిస్తాన్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో చల్లని ప్రాంతమైన కశ్మీర్లో సంతోషంగా, సుఖంగా, కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడిపేందుకు వెళ్లిన వారిని టార్గెట్ చేసి చంపడం దుర్మార్గమన్నారు. ఎన్నో ఆశలతో వివాహ బంధంలోకి అడుగుపెడుతున్న నవ దంపతులను కూడా చంపడం నీచాతి నీచమన్నారు. మతం పేరు చెప్పి, కులం పేరు చెప్పి చంపే సంస్కృతి భారతదేశంలో ఎప్పుడూ లేదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఉగ్రవాదులకు, నేరస్థులకు మతం ఉండదని, ఏ మతానికి చెందిన వారైనా, ఏ సంస్థకు చెందిన వారైనా ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడితే తీవ్రంగా స్పందించి కఠినాతి కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

## అమాయకులపై

# ఉగ్రదాడులు అమానుషం

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ఆవేదన
- పహల్గాం మృతుడు చంద్రమౌళి పార్థివదేహానికి నివాళి



విశాఖపట్నం (చైతన్యరథం): జమ్మూకశ్మీర్లోని పహల్గాం ప్రాంతానికి విహారయాత్రకు వెళ్లిన విశ్రాంత బ్యాంకు అధికారి చంద్రమౌళి ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోవటం పట్ల టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖలో శుక్రవారం చంద్రమౌళి పార్థివ దేహానికి పల్లా శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. దేశ ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించేందుకు అమాయకులపై ఉగ్రవాదులు దాడులు చేయడం శోచనీయమని ఆయన వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఉగ్రదాడి కాదు.. మానవత్వాన్ని మరిచిపోయిన ఒక క్రూరచర్యగా అభివర్ణించారు. విహారయాత్రకు వెళ్లిన పౌరులపై ఉగ్రవాదులు దాడులకు తెగబడటం జరగడం మరింత బాధాకరం అన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని పల్లా ఆకాంక్షించారు.

### హోంమంత్రి అనిత నివాళి



చంద్రమౌళి పార్థివదేహానికి హోంమంత్రి వంగలపూడి అనిత నివాళులర్పించారు. చంద్రమౌళి నివాసానికి వెళ్లిన హోం మంత్రి ఆయన భార్యను ఓదార్చి ధైర్యం చెప్పారు. చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉగ్రవాదుల కిరాతకాన్ని కులాలు, మతాలకు అతీతంగా దేశ ప్రజలందరూ ఖండించాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దేశం మొత్తం ఒక్కటిగా నిలవాలన్నారు.

### అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమరుడైన విశాఖ వాసి జేఎస్ చంద్రమౌళి అంత్యక్రియలు శుక్రవారం జరిగాయి. అంత్యక్రియలకు భారీగా బంధువులు, ప్రజలు తరలివచ్చి చంద్రమౌళికి కన్నీటి వీడ్కోలు పలికారు. పాండురంగాపురంలోని ఆయన స్వగృహం నుంచి అంతిమయాత్ర మొదలవగా.. భారీగా ప్రజలు పాల్గొన్నారు. కూటమి నేతలు కూడా చంద్రమౌళి అంతిమయాత్రలో పాల్గొన్నారు. మంత్రులు అనిత, సత్యకుమార్, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అంతిమయాత్రలో పాల్గొని చంద్రమౌళి పాడి మోశారు. అశ్రునయనాల నడుమ చంద్రమౌళి అంత్యక్రియలు పూర్తి అయ్యాయి. జ్ఞానాపురం స్మశాన వాటికలో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో చంద్రమౌళి అంత్యక్రియలు నిర్వహించారు. చంద్రమౌళిని కడసారి చూసేందుకు బంధువులు, వేలాదిగా ప్రజలు అక్కడకు చేరుకున్నారు.

## మాతృభూమిపై మమకారంతో

# వస్తే విషప్రచారమా?

- వైసీపీ ఆరోపణలపై ఉర్సా క్లస్టర్స్ ప్రమోటర్ హరీష్ కోయా ఆవేదన
- విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం
- అమెరికాలో మూడు దశాబ్దాలుగా అనేక రంగాల్లో సక్సెస్ సాధించిన అనుభవం మాది
- మా సంస్థకు 100 మిలియన్ డాలర్లకు పైగా నెట్ వర్త్
- సొంత రాష్ట్రంపై ప్రేమ, ప్రభుత్వ విధానాలు నచ్చి ముందుకొచ్చాం
- మన యువతకు ఉద్యోగాల కల్పన మా లక్ష్యం
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా నిర్దేశిత గడువులోగా ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం



అమరావతి (చైతన్యరథం): మాతృభూమిపై మమకారంతో సొంత రాష్ట్రం అభివృద్ధి కోసం తమ వంతుగా ఏదైనా చేద్దామని ముందుకొచ్చిన తమకు అడ్డంకులు సృష్టించేందుకు జరుగుతున్న దుష్ప్రచారం పట్ల ఉర్సా క్లస్టర్స్ ప్రమోటర్ హరీష్ కోయా ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికాలో మూడు దశాబ్దాలుగా అనేక రంగాల్లో సక్సెస్ సాధించిన తాము స్వరాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకొస్తే.. అభివృద్ధి అంటే గిట్టని కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఆ మేరకు అమెరికా నుండి శుక్రవారం హరీష్ ఒక వీడియో సందేశం విడుదల చేశారు. గత కొన్ని రోజులుగా ఉర్సా క్లస్టర్స్‌పై వైసీపీ నేతలు, సాక్షి పత్రిక చేస్తున్న ఆరోపణలను హరీష్ తీవ్రంగా ఖండించారు. తమ సంస్థ 28 సంవత్సరాల నుంచి ఐటీ, సప్లై చైన్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్మెంట్ రంగాల్లో విజయవంతంగా బిజినెస్‌లను రన్ చేస్తూ 100 మిలియన్ డాలర్లకు పైగా నెట్‌వర్త్ ఉన్నట్లు హరీష్ కోయా ప్రకటించారు. తన అనుభవంతో ఏఐ రంగంలో కూడా అడుగుపెట్టి అనేకమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని అనుకున్నట్లు తెలిపారు. ఉర్సా సంస్థలో ఐటీ రంగంలో ఎంతో అనుభవజ్ఞులైన టీమ్ ఉన్నట్లు ఆయన తెలిపారు. మాతృభూమిపై తమకున్న ప్రేమతో, అలానే నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలకు ఆకర్షితులై ఆరుగురు ఎన్నారైలు కలిసి విశాఖలో ఏఐ డేటా సెంటర్‌ను పెట్టేందుకు ముందుకువచ్చినట్లు ఆయన తెలిపారు. సంస్థ పూర్వపరాలను చూసి ప్రభుత్వం కూడా ఎంతగానో ప్రోత్సహించినట్లు ఆయన వివరించారు. యువతకు మేలు చేద్దామని మేము వస్తే అనుకోని పరిణామాలు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా ఉర్సా సంస్థపై అనేక తప్పుడు ఆరోపణలు చేయడం బాధాకరం అని ఆయన అన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రెండేళ్లలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు కట్టుబడి ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ప్రభుత్వం తమకిచ్చిన నిర్దేశిత సమయంలోగా ప్రాజెక్టును పూర్తి చేసి అనుకున్న మేర నిరుద్యోగులకు ఉద్యోగాలు అందిస్తామని వీడియో సందేశం ద్వారా ఆయన స్పష్టం చేశారు.

# పెట్టుబడులు అడ్డుకుంటే తరిమికొడతాం

విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై భరోసాతో, ఆయన విజన్‌పై వున్న నమ్మకంతో అమెరికాలో సంపాదించిన డబ్బులతో రాష్ట్రాభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టి పరిశ్రమల స్థాపించటానికి వస్తున్న ఎన్ఆర్ఐలపై అసత్య ఆరోపణలతో బురద చల్లటానికి ప్రయత్నిస్తే సహించేది లేదని పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌రెడ్డి, ఆయన బ్యాచ్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఎన్ఆర్ఐలకు అండగా తానున్నానంటూ భరోసా ఇచ్చారు. ఎన్ఆర్ఐలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అన్ని విధాలుగా తాను కూడా సహకారం అందిస్తానని తెలిపారు. ఎన్ఆర్ఐలతో పాటు ఇతర పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఎలాంటి సంకోచం లేకుండా ముందుకు రావాలని ఆహ్వానించారు. ఏపీ పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం పలికారు.

### కుంభకోణాలపై దృష్టి మరల్చేందుకే..

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న ఎన్ఆర్ఐలను వెనక్కి పంపించేందుకు వైసీపీ ఎమ్మెల్యే జగన్, ఆయన బ్యాచ్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తూ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో కేశినేని చిన్ని శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని చిన్ని మాట్లాడుతూ గత ఐదేళ్లలో జగన్ చేసిన అవినీతి, కుంభకోణాలు బయటపడుతుండటంతో ప్రజల దృష్టి మరల్చేందుకు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న ఎన్ఆర్ఐలను అడ్డుకునేందుకు అసత్య ఆరోపణలతో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి ఒక కంపెనీ కూడా తీసుకురావటం చేతకాని జగన్‌కి తెలిసింది డ్రామాలు ఆడటం ఒక్కటే అని ఎద్దేవా చేశారు.

ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు రూ.7లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. దీంతో రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు మెరుగయ్యాయని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్విరామంగా కృషి చేస్తుంటే అడ్డుకునేందుకు వైఎస్ జగన్‌రెడ్డి వికృతచేష్టలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు. పెట్టుబడులతో రాష్ట్రం స్వర్ణాంధ్ర దిశగా ప్రయాణిస్తుంటే కుట్రలు,కుతంత్రాలే జీవితంగా బతికే జగన్‌రెడ్డి మరో కుట్ర రాజకీయానికి తెరదీశాడని ఎంపీ కేశినేని చిన్ని విమర్శించారు.

### జగన్ హయాంలో పప్పుబెల్లాల్లా పంచేశారు

జగన్ తన హయాంలో ఒక పరిశ్రమను తీసుకురాకపోగా, విశాఖలోని భూములను తన మనుషులకు పప్పుబెల్లాల్లా పంచిపెట్టారన్నారు. శారద పీఠానికి రూ.15లక్షలకే 15ఎకరాలు, మధురవాడలో రూ.1,500కోట్లు విలువ చేసే 97.30ఎకరాల భూమిని రూ.187కోట్లకే రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన మాజీ మంత్రి కొట్టు బ్రదర్స్ కంపెనీ బిఆర్‌పిఎల్ (గతంలో కంపెనీ పేరు ఎన్.సి.సి)కి, వీరితోపాటు హెటిరో కంపెనీకి 81ఎకరాలు రూ.20కోట్లకే ఇచ్చినట్లు వెల్లడించారు. జగన్ కోట్ల రూపాయలు విలువ చేసే భూముల్ని అతి తక్కువ ధరకే ఇచ్చిన శారద పీఠం, రియల్ ఎస్టేట్ కంపెనీలు పెట్టుబడులు తెస్తాయా అనే ప్రశ్నకు జగన్ అండ్ బ్యాచ్ సమాధానం చెప్పాలంటూ కేశినేని శివనాథ్ సూటిగా ప్రశ్నించారు.

- జగన్, ఆయన ముఠాకి ఎంపీ కేశినేని చిన్ని హెచ్చరిక
- ఎన్నారైలు ముందుకొస్తుంటే తట్టుకోలేక దుష్ప్రచారం
- ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ అసత్య ఆరోపణలు
- సూట్‌కేస్ కంపెనీల చరిత్ర జగన్‌దే
- ఎన్నారైలు అధైర్యపడద్దు, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది



### ఎకరం 99 పైసలకే అంటూ తప్పుడు ప్రచారం

రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి..పెట్టుబడులు తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రజాప్రతినిధులందరూ కృషి చేస్తుంటే, రాష్ట్రానికి రాబోయే పెట్టుబడులు వెనక్కివెళ్లిపోయే విధంగా జగన్ డ్రామాలు నడిపిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఒక దొంగ,అందువల్లే జగన్ ఎప్పుడూ ఎదుటి వారిని దొంగగా చిత్రీకరించటానికి ప్రయత్నం చేస్తుంటాడన్నారు.ఏ విదేశీ కంపెనీ అయినా పెట్టుబడి పెట్టాలంటే ముందుగా పరిశ్రమ స్థాపించబోయే రాష్ట్ర ప్రభుత్వంతో అగ్రిమెంట్ చేసుకుంటుంది. అగ్రిమెంట్ చేసుకున్న తర్వాత ఆఫీస్ ఏర్పాటు చేసుకుంటుంది. అయితే జగన్‌రెడ్డి తన బ్యాచ్‌తో.. పరిశ్రమలు రాక ముందే ఇక్కడ ఆఫీస్ లేదనే ఆరోపణలు చేయిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్న తర్వాతవాటి ప్రకారం కంపెనీలు కార్యాలయాలు ప్రారంభిస్తాయన్నారు. అంతవరకు కమ్యూనికేషన్ పాయింట్‌కోసం ఎక్కడో ఒకచోట చిన్న ఆఫీస్ పెడతారన్నారు. పరిశ్రమలు పెట్టాలంటే ముందుగా భారీ స్థాయిలో కార్యాలయాలు నిర్మించరనీ, తాత్కలికంగా ఒక కార్యాలయం ఏర్పాటు చేసుకుంటారని తెలిపారు.అదే విధంగా ఉర్సా కంపెనీ వ్యవహరిస్తోందన్నారు.. ఈ కంపెనీ సీఈఓ పీ కౌశిక్ గతంలో ఏర్పాటు చేసిన జోబాక్స్ కంపెనీ 400 మిలియన్ డాలర్ల టర్నోవర్‌కి చేరుకుందని, ప్రమోటర్ టి.జయశంకర్ హాల్‌మార్క్ గ్రూప్ చైర్మన్ అని తెలిపారు. హాల్ మార్క్ గ్రూప్ కంపెనీ టర్నోవర్ 2.5 మిలియన్ డాలర్లుగా వుందన్నారు. అలాగే మరో ప్రమోటర్ పీ సురేష్ ఎంటర్ ప్రెన్యూర్‌గా మంచి పేరు సంపాదించుకున్నారని,. కేఆర్కే టెక్, షోహాన్ హెూల్డింగ్స్, ఫస్ట్ కన్సల్టింగ్ గ్రూప్ సంస్థలను ఏర్పాటు చేసి దాదాపు 75 మిలియన్ల డాలర్ల టర్నోవర్‌కు చేరుకున్నారన్నారు. కె.హరీష్ ఎంటర్ ప్రెన్యూర్‌గా కోయాంట్ సోల్యూషన్స్, హ్యూజ్ గ్రానైట్స్ వంటి ఎన్నో కంపెనీలు ఏర్పాటు చేసి వందలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు. ఉర్సా కంపెనీ సీవోవో ఏ.సతీష్ క్లౌడ్ అండ్ ఏఐ టెక్నాలజీ నిపుణుడిగా ఉన్నాడన్నారు. ఉర్సా కంపెనీలోని ప్రమోటర్లకు సుమారు రూ.3,700 కోట్లపైనే నెట్ వర్త్ వుందని. అంత నెట్ వర్త్ వున్న వ్యక్తులు ఏపీలో డేటా సెంటర్ పెట్టడానికి ముందుకి వస్తే వీళ్లకి ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ ఎమ్మెల్యే జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ విషప్రచారం చేస్తోందని మండిపడ్డారు. దమ్ముంటే 99 పైసలకే ఎకరం 99 పైసల చొప్పున కేటాయించినట్లు నిరూపించాలని జగన్‌కు కేశినేని చిన్ని సవాల్ విసిరారు. 56 ఎకరాల్లో 100 ఎమ్‌డబ్ల్యూ డేటా సెంటర్‌ను రూ.5196 కోట్ల వ్యయంతో, 3.5 ఎకరాల్లో ఐటీ స్పేస్ కార్యాలయాన్ని రూ.81 కోట్లతో 48 నుంచి 52 నెలల్లో 5 దశల్లో పూర్తి చేయాలి. డేటా సెంటర్‌కు ఎకరానికి రూ. 50లక్షల చొప్పున, ఐటీ ఆఫీసుకు ఎకరా రూ.1 కోటి చొప్పున భూమి కేటాయించారు. ప్రభుత్వ విధివిధానాల ప్రకారం ఈ సంస్థకు భూకేటాయింపులు జరిగాయని స్పష్టం చేశారు.

### సూట్‌కేస్ కంపెనీల చరిత్ర జగన్‌దే..

విదేశాల నుంచి వచ్చి ఇక్కడ పరిశ్రమలు పెట్టాలనుకునే కంపెనీలకు ముందుగా ఇక్కడ ఆఫీస్ కూడా వుండదనే కనీస పరిజ్ఞానం మాజీ ముఖ్యమంత్రికి లేకుండా పోయిందని ఎద్దేవాచేశారు. జగన్ 21 క్లౌడ్ కంపెనీలు పెట్టాడు. ఆ 21క్లౌడ్ కంపెనీల్లో ఒక కంపెనీకి కూడా ఆఫీస్ లేదు. సిలికాన్ బిల్డర్స్, మార్వెల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫాలోమ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఇన్‌స్పైర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్‌స్పైర్ హెూటల్స్,క్యాప్‌స్టన్ ఇన్ ఫ్రా, ఉటోపియా ఇన్ ఫ్రా ఇలాంటి 21 సూట్ కేస్ కంపెనీలు పెట్టిన చరిత్ర జగన్ సొంతమన్నారు. ఆఫీస్ అడ్రస్‌లు కూడా లేని సూట్ కేస్ కంపెనీలు పెట్టిన జగన్‌రెడ్డి రాష్ట్రానికి పెట్టుబడి పెట్టడానికి వచ్చే ఎన్ఆర్ఐలను విమర్శించటం సిగ్గుచేటున్నారు. జగన్‌కి అసలు కంపెనీ స్ట్రక్చర్‌పై ఏ మాత్రం అవగాహన లేదన్నారు. ఎక్కడైనా పరిశ్రమలకు భూములు కేటాయించేటప్పుడు టెండర్ వేస్తారా. విదేశాల్లో కూడా ఎక్కడైనా పెట్టుబడిదారులకు అనుకూలమైన భూమిలిచ్చి పరిశ్రమలు తెచ్చుకుని ఉద్యోగ అవకాశాలు పెంచుకుంటారు. కంపెనీలకు భూమలు కేటాయించేటప్పుడు టెండర్లకి పిలవాలని జగన్ అనటం హాస్యప్పదంగా వుందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని అధోగతి పాలుజేసిన వారికి బుద్ధి చెప్పే విధంగా, ఎన్ఆర్ఐలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించి యువతకి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. సూట్ కేసు కంపెనీలు పెట్టిన వ్యక్తుల మాటలు నమ్మవద్దని కేశినేని చిన్ని కోరారు..

### పెట్టుబడులు అడ్డుకుంటే తరిమికొడతాం

జగన్‌కి రాష్ట్రం అభివృద్ధి చెందటం అసలు ఇష్టం లేదన్నారు. ప్రపంచ బ్యాంక్ నుండి అమరావతికి నిధులురాకుండా చేసేందుకు ఎంతగానో ప్రయత్నించి విఫలమయ్యాడన్నారు. రాష్ట్రంపై, రాష్ట్ర యువతపై పగబట్టినట్లుగా జగన్ వైఖరి ఉందన్నారు రాష్ట్రం అభివృద్ధి సాధించాలని, యువతను వృద్ధిలోకి తీసుకురావాలనే ఆలోచనలేదని, అందుకే ఇటువంటి డ్రామాలు ఆడుతున్నారన్నారు. జగన్‌రెడ్డి ఆడే డ్రామాలో భాగంగానే రోజా, గుడివాడ అమర్నాథ్, విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని డ్రామాలు ఆడుతున్నారని. వీరంతా జగన్ డ్రామా కంపెనీలో ఆర్టిస్టులన్నారు. తనపై ఎలాంటి రాజకీయ విమర్శలు చేసినా ఊరుకుంటాను కానీ, పెట్టుబడులు పెట్టడానికి వచ్చే ఎన్ఆర్ఐలను భయపెట్టడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని కేశినేని చిన్ని స్పష్టం చేశారు. తనని అడ్డుగా పెట్టి రాష్ట్రాభివృద్ధిని, రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని అడ్డుకోవాలని చూడటం వారి దుర్మార్గపు ఆలోచనకు నిదర్శనం అన్నారు. నా పై విమర్శలు చేసిన వ్యక్తి.. రాజకీయాల నుంచి తప్పుకున్న వ్యక్తి. ప్రజలందరికీ జగన్ అండ్ బ్యాచ్ ఆడుతున్న డ్రామాలు ఎలక్షన్ ముందే అర్థమైయ్యాయన్నారు. వారి మాటలు ఎవరు విశ్వసించటం లేదన్నారు. పులివెందుల ఎమ్మెల్యే ఏనాడు ఎవరికీ ఒక రూపాయి సాయం చేయలేదన్నారు.

గత ఇరవై ఐదేళ్లుగా ఎన్ఆర్ఐలు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇటీవల విజయవాడ వరదల సమయంలో ఎమ్మెల్యే జగన్ కోటి రూపాయల విరాళం ప్రకటించాడు. ఆ కోటి ఎవరికి ఇచ్చాడో ఇప్పటి వరకు ఎవరికీ తెలియ దన్నారు. జగన్‌కి టెక్నాలజీ పై ఎలాంటి అవగాహన లేదు. అలాంటి వ్యక్తి అసత్య ఆరోపణలకు అధైర్య పడకుండా ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టి రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఎన్ఆర్ఐలు కృషి చేయాలన్నారు. ఎన్ఆర్ఐకు తాను తోడుగా ఉంటానన్నారు. పెట్టుబడిదారులకు ఇబ్బంది కలిగించేవారిని వెంటపడి తరిమికొడతామని కేశినేని చిన్ని హెచ్చరించారు.

## ఉత్తమ నర్సింగ్ సేవల అవార్డుల దరఖాస్తులకు ఆహ్వానం

### - ఈ నెల 30వ తేదీ వరకు గడువు, మే 12న ప్రదానం

అమరావతి (చైతన్యరథం): గత ఆరు దశాబ్దాల్లో (ఉమ్మడి రాష్ట్రంతో కలిపి) మొట్టమొదటి సారిగా ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా ఈ ఏడాది మే 12వ తేదీన అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ జరుపనుంది. ఈ సందర్భంగా నర్సింగ్ సేవలకు సంబంధించి వివిధ కేటగిరీల్లో ఉత్తమ సేవల్ని అందించిన వారికి ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులు-2025 ప్రదానం చేయనుంది. నాలుగు కేటగిరీలు... నర్స్ అడ్మినిస్ట్రేటర్, నర్స్ ఎడ్యుకేటర్, నర్స్ రిసెర్చర్, నర్సింగ్ సర్వీసెస్ (ఎఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, హెడ్ నర్సులు)ల్లో ఈ అవార్డుల్ని ఇవ్వనున్నారు. అర్హత ప్రమాణాలు, దరఖాస్తు మార్గదర్శకాల పూర్తి సమాచారం ఆంధ్రప్రదేశ్ నర్సింగ్, మిడ్‌వైఫరీ కౌన్సిల్ (ఎపిఎన్ఎంసి) అధికారిక వెబ్‌సైట్ (hmis.ap.nic.in) లో చూడొచ్చు. తదనుగుణంగా అర్హులైన అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు ప్రత్యక్షంగా గానీ, పోస్టు, కొరియర్ ద్వారా దరఖాస్తులు పంపాలని ఎపిఎన్ఎంసి రిజిస్ట్రార్ విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 1964లో ఎపిఎన్ఎంసి ఏర్పడినప్పట్నించి ఉత్తమ నర్సింగ్ సేవల్ని అందించిన వారిని అధికారికంగా సత్కరించడం ఇదే మొదటి సారి.

# ఆర్థిక రాజధాని ప్రమాణాలతో విశాఖ

- మాస్టర్‌ప్లాన్ రోడ్లు, ప్రాజెక్టులు పట్టాలెక్కించాలి
- టిడ్కో ఇళ్లలో అవకతవకలపై విచారణ జరిపించాలి
- తాగునీటి ఎద్దడికి వేసవి కార్యాచరణ అమలుచేయాలి
- డీఆర్సీలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



విశాఖపట్టణం(చైతన్యరథం): దేశంలో ప్రముఖమైన నగరాల్లో ఒక్కటైన విశాఖపట్ట ణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని, ఆర్థిక రాజధాని ప్రమాణాలకు అనుగు ణంగా తీర్చిదిద్దేలా సరైన కార్యాచరణతో ముందుకెళ్లాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ఆర్థికంగా రోజురోజుకూ ఎదుగుతున్న విశాఖ నగర గౌరవాన్ని, ప్రతిష్టతను కాపాడుకునేలా సమష్టి కృషి చేయాలని సూచించారు. విశాఖపట్టణం జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శు క్రవారం జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశంలో ఆయన వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేందిరప్రసాద్ జిల్లాలోని చేపట్టబోయే ప్రాజెక్టులు, జిల్లా స్థితిగతుల పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ మాస్టర్ ప్లాన్ రోడ్లపై, ఇతర ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మంత్రి డోలా మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంగా ఆదాయ వనరులు కలిగిన నగరం విశాఖపట్టణ అభివృద్ధికి అన్ని రకాల అవకాశాలు ఉన్నాయని, దానికి అనుగుణంగా ముందుకు సాగు దామన్నారు. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపుదామని, ప్రజలకు మంచి సేవ లందిద్దామని పేర్కొన్నారు. పేదలందరికీ ఉపయోగపడే విధంగా ప్రభుత్వం ఆక్రమణల క్రమబద్ధీకరణ నిమిత్తం జీవో 30ని తీసుకొచ్చిందని, దీని ఆవశ్యకతను, ప్రయోజనాలను ప్రజలకు మరింత వివరించాల్సి ఉందని అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లా ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వీఎం ఆర్డీఏ పరిధిలో చేపట్టే మాస్టర్ ప్లాన్ రోడ్లను, ఇతర ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పట్టాలెక్కించాలని నిర్దేశించారు. సదరం స్లాట్ల విషయంలో వెసులుబాటు కల్పించాలని, ప్రజలకు సమీపంలోని ఆరోగ్య కేంద్రాల్లో స్లాట్ ఇవ్వాలని సూచించారు. మేఘాద్రి గెడ్డ, గంభీరం రిజర్వాయర్ల నిర్వహణపై సమీక్షించిన ఆయన ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు తుది చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నగరంలో పలు చోట్ల వీధి దీపాలు సరిగ్గా వెలగటం లేదని ప్రజా ప్రతినిధులు ప్రస్తావించగా వెనువెంటనే ఆడిట్ చేయించి ఎక్క డెక్కడ అవసరమో అక్కడ వీధి దీపాలు యుద్ధప్రాతిపదికన వేయించాలని అధికారులను ఆదేశించారు.

### టిడ్కో అవకతవకలపై కమిటీతో విచారణ

టిడ్కో ఇళ్ల నిర్మాణాలు, మంజూరు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పలు అవకతవకలు జరి గాయని, జాబితాలు తారుమారు అయ్యాయని పలువురు ప్రజా ప్రతినిధులు ప్రస్తావిం చగా దీనిపై ప్రత్యేక కమిటీ ద్వారా విచారణ చేయించాలని జిల్లా కలెక్టర్‌కు మంత్రి సూచించారు. నిజనిర్ధారణ చేయాలని, తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సాధార ణంగా సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టే వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారులు సహకారం అందించాలని సూచించారు. 100 గజాల లోపు స్థలంలో ఇళ్లు కట్టుకునే వారికి సెల్ఫ్ సర్టిఫికేషన్ విషయంలో అడ్డంకులు సృష్టించకుండా అవగాహన కల్పించాలని చెప్పారు. జీవీఎంసీ ప్రణాళిక విభాగంలో ప్రక్షాళన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో చేపట్టబోయే పనులకు సంబంధించి మాస్టర్ ప్లాన్ అనుసరిం చాలని, దీనికి తగ్గట్టు కార్యాచరణ రూపొందించి ముందుకెళ్లాలని నిర్దేశించారు. వైద్యా రోగ్య శాఖ పరిధిలో అందజేసే పింఛన్ల వెరిఫికేషన్ ప్రక్రియ పక్కాగా జరగాలని, అర్హుల కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమా వేశం అనంతరం డీఆర్సీ సమావేశపు సారాంశాన్ని మంత్రి మీడియాకు వివరించారు.

## విశాఖలో జాతీయ ఆర్చరీ పోటీలు

- ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి
- వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న క్రీడాకారులు



విశాఖపట్నం(చైతన్యరథం): గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విశాఖపట్నంలో విలువిద్య(ఆర్చరీ) పోటీలను గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రారంభించారు. ఏపీతో పాటు ఒడిశా, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవుల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన యువత తమ సంప్రదాయ నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు ఇది ఒక గొప్ప వేదిక. వారి వేసిన చిత్రాలను చూసి అందరూ ప్రశంసిస్తారు. మన చంద్రన్న ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని 27.39 లక్షల గిరిజనుల (ఎస్టీ) సమగ్ర సామా జిక-ఆర్థిక అభివృద్ధికి కట్టుబడి ఉంది. రాష్ట్రంలో మొత్తం 34 షెడ్యూల్డ్ తెగలు, వాటిలో 11 ప్రత్యేకంగా బాధపడే తెగలు (పీవీటీజీలు) ఉన్నారు. వీరి అభివృద్ధి కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తూ అండగా ఉన్నాయని తెలి పారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా, రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి గిరిజన కళా ప్రదర్శనలు, నృత్యోత్సవాలు, ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు, గిరిజన పండుగలు విశాఖపట్నం, విజయవాడ ప్రాంతాల్లోని వివిధ చోట్ల నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. పీఎం-జన్‌మన్, డీఏజేయూఏ కింద పక్కా ఇళ్లు నిర్మాణం, రోడ్లను కలిపే కార్యక్రమాలు, పైప్‌ద్వారా తాగునీటి సరఫరా, మొబైల్ మెడికల్ యూనిట్లు, హాస్టళ్ల నిర్మాణం నిర్వహణ, ఆంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం నిర్వహణ, బహుళ ప్రయోజన కేంద్రాల నిర్మాణం, విద్యుత్తు లేని ఇళ్లకు విద్యుదీకరణ మొబైల్ టవర్ల సంస్థాపన, 0.3 కిలోవాట్ల సోలార్ ఆఫ్-గ్రిడ్ వ్యవస్థ ఏర్పాటు, వనధన వికాస కేంద్రాల స్థాపన కార్యక్రమాల గురించి తెలిపారు. విలు విద్య పోటీల్లో ఒడిశా, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాలు, అండమాన్ నికోబార్ ద్వీప సమూహం నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

## సీబీఎన్ బ్రాండ్‌తో అభివృద్ధి పథం




- 9 నెలల్లోనే రూ.8.5 లక్షల కోట్ల పెట్టుబడులు
- రాష్ట్రంలో ఉక్కురంగంలో అపార అవకాశాలు
- పెట్టుబడిదారులు పెట్టేందుకు ముందుకురావాలి
- పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్
- ముంబాయిలో ఇండియా స్టీల్ కాన్ఫరెన్స్‌కు హాజరు

ముంబాయి(చైతన్యరథం): ఉక్కు రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఏపీలో మంచి అవకాశాలు ఉన్నాయని పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. భారత ఉక్కు మంత్రిత్వ శాఖ, ఫిక్కి ఆధ్వర్యంలో ముంబాయిలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఇండియా స్టీల్ 2025 పేరుతో ఉక్కు రంగంపై 6వ అంతర్జాతీయ ప్రదర్శన, సమావేశం జరిగింది. మంత్రి టి.జి భరత్ బృందం పాల్గొంది. ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొనేందుకు దేశ, విదేశాల నుంచి పెద్ద పెద్ద స్టీల్ కంపెనీల ప్రతిని ధులు వచ్చారు. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని రాష్ట్రానికి పెట్టు బడులు తీసుకొచ్చేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఎగ్జిబిషన్‌లో భాగం గా భరత్ అధ్యక్షతన సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ - అపార అవకాశాలు పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూప తిరాజు శ్రీనివాసవర్మ, కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సంజయ్ రాయ్, ఏపీ పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఈవై మోడరేటర్ వినాయక్ విపుల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీల ప్రతినిధులతో మంత్రి టి.జి భరత్ ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపార అవ కాశాలపై వివరించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు దూరదృష్టితో హైదరాబాద్ మహానగరంగా అభివృద్ధి చెందిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారని పేర్కొ న్నారు. కేవలం సీబీఎన్ బ్రాండ్‌తోనే ఏపీకి పెట్టుబడిదారులు తరలివస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే రూ.8.5 లక్షల కోట్ల పెట్టబడులు రాష్ట్రానికి వచ్చాయని వివరించారు.

విజన్ 2029, స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలతో సీఎం పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు పెట్టుబడిదారులు ముందుకు రావాలని కోరారు. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మండలంలో రెండు దశల్లో రూ.1,47,162 కోట్ల వ్యయంతో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపా రు. కాన్ఫరెన్స్ అనంతరం మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ దేశ, విదేశీ కంపెనీల ప్రతినిధులు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. పెట్టుబడి దారుల సందేహాలను నివృత్తి చేసినట్లు పేర్కొన్నారు. వారితో నిరంతరం మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తామని చెప్పారు.

# జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు వేగవంతం

- నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలి
- పెండింగ్ సమస్యలకు పరిష్కారం రావాలి
- రైల్వేకు గ్రీన్ ఫీల్డ్ పోర్టుల అనుసంధానం
- మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశం
- టాస్క్‌ఫోర్స్ కమిటీ సమీక్షలో సూచనలు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకుని, ఆయా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. సచివాలయంలోని ఆర్ అండ్ బీ శాఖ కార్యాలయంలో మంత్రి అధ్యక్షతన జాతీయ రహదారులు, రైల్వే శాఖ ఉన్నతాధికారులతో 2వ టాస్క్‌ఫోర్స్ కమిటీ సమీక్ష జరిగింది. గతంలో డిసెంబర్‌లో నిర్వహించిన తొలి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలు, సాధించిన ప్రగతిని అధికారులను అడిగి తెలుసు కున్నారు. జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ, అటవీ క్లియరెన్స్ వంటి పెండింగ్ సమ స్యలను పరిష్కరించుకుని నిర్ణీత కాలవ్యవధిలో జాతీయ రహదారులను పూర్తిచేయాలని ఆదేశించారు. గతంలో జాతీయ రహదారుల పనుల్లో భాగంగా సీన రేజీ ఛార్జీలు ముందస్తుగా చెల్లింపులు చేయడం జరిగేదని, ప్రస్తుతం బిల్లు వచ్చిన తర్వాత చెల్లించే వెసులుబాటు కాంట్రాక్టర్లు ఇవ్వడం జరిగిందని మంత్రికి తెలిపారు. జాతీయ రహదారులకు సంబంధించిన రోడ్ల మెటీరియల్ ఆయా రోడ్లపై వాడిన పక్షంలో దానిపై సీనరేజీ రాయల్టీకి కూడా నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. అదే సమయంలో నేషనల్ హైవే ప్రాజెక్టులకు సంబంధించి ప్రత్యేక క్వారీలను ఇవ్వడానికి కూడా ప్రభుత్వం అంగీకరించదని అధికారులు తెలిపారు.

### 237 కి.మీ మేర భూసేకరణ పూర్తి

రాష్ట్రంలో జరుగుతున్న జాతీయ రహదారుల ప్రాజెక్టుల సంబంధించి ఇప్పటివరకు మొత్తం 579 కి.మీ రోడ్ల భూసేకరణకు సంబంధించి 237 కి.మీ మేర భూసేకరణ పూర్తయిందని అధికారులు వివరించారు. మిగిలిన భూసేకరణ కూడా త్వరితగతిన పూర్తి చేసి, రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. ఫారెస్ట్ క్లియరె న్స్ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల ప్రాజెక్టుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి సెక్రటరీ స్థాయిలో వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించుకుని, వచ్చే 3 నెలల్లో అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా పనిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, అడిషనల్ సీసీఎల్ ఏ ఎన్.ప్రభాకర్‌రెడ్డి, ఏపీసీసీఎఫ్ రాహుల్ పాండ్, ఆర్‌అండ్‌బీ ఈఎన్సీ వి.రామచంద్ర, ఎన్‌హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి సింగ్ పాల్గొన్నారు.

### రైల్వే ప్రాజెక్టులపై సమీక్ష

2026 డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేసే లక్ష్యంతో అధికార యంత్రాంగం పనిచేయాలని రైల్వే ఉన్నతాధికారులతో నిర్వహించిన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో చేపట్టిన వివిధ ఇండస్ట్రీయల్ కారిడార్లకు సంబంధించి ఓర్వకల్లు, కృష్ణపట్నం పారిశ్రామిక పట్టణాలను రైల్వే లైన్లకు అనుసంధానం చేయాలని ఆదేశించారు. కర్నూలు జిల్లా బేతంచెర్లలో రైల్వే సబ్ వే నిర్మాణాన్ని ప్రారంభించాల్సిందిగా రైల్వే అధికారులను ఆదేశించారు.. అనంతరం నడికుడి – శ్రీకాళహస్తి, కోటిపల్లి – నర్సాపురం, అమరావతి – ఎర్రుబాలెం నూతన రైల్వే మార్గాల భూసేకరణ అంశాలపై అధికారులతో చర్చించారు. రాష్ట్రంలో మంజూరైన అన్ని రైల్వే మార్గాలకు భూసేకరణ త్వరగా పూర్తి చేయాల్సిందిగా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంజూరు కాబడిన రైల్వే వంతెన పనులకు లెవల్ క్లోజర్ సర్టిఫికెట్‌లను వెంటనే జారీ చేసేలా కలెక్టర్లను ఆదేశించేలా నిర్ణయం తీసుకోవడం జరి గింది.. రైల్వే వంతెన పనుల్లో సమన్వయం కోసం మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, విద్యుత్ శాఖ అధికారులను కమిటీలో సభ్యులుగా నియమించాలని నిర్ణ యం తీసుకున్నారు.. కోరాపుట్ – కొత్తవలస రైల్వేలైన్ అటవీ అనుమతుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అమృత్ భారత్‌లో మంజూరైన అన్ని రైల్వే స్టేషన్‌లను ఈ సంవత్సరంలో పూర్తి చేయడానికి సంకల్పించారు. నిర్మాణంలో ఉన్న అన్ని రైల్వే ప్రాజెక్టులను 2026 డిసెంబర్ లోగా పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిందిగా మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, సౌత్ సెంట్రల్ రైల్వే సీఈ సూర్యనారాయణ, ఈస్ట్ కోస్ట్ రైల్వే సీఈ శ్రీనివాస్, రైల్వే సేఫ్టీ ప్రాజెక్ట్స్ సీఈ, మనోజ్ కుమార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### గ్రీన్ ఫీల్డ్ పోర్టుల రోడ్లు, రైల్వే అనుసంధానంపై సమీక్ష

మారిటైమ్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న మూడు గ్రీన్ ఫీల్డ్ పోర్టులు రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టులకు సంబంధించిన కనెక్టివిటీ రోడ్లను జాతీయ రహదారులతో త్వరితగతిన అనుసంధానం చేయాలని మంత్రి ఆదేశిం చారు. రాష్ట్రంలో మారిటైమ్ బోర్డుకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పలు అంశాలపై మంత్రి ఆ శాఖ ఉన్నతాధి కారులతో చర్చించారు. రాష్ట్రంలోని పోర్టులతో నేషనల్ హైవేలు, రైల్వే లైన్లకు అను సంధానంలో కొన్ని చోట్ల తలెత్తిన పెండింగ్ సమస్యలు పరిష్కరించడం ద్వారా సీ పోర్టుల నిర్మాణం సకాలంలో పూర్తికావడానికి తోడ్పాటు అందించినట్లవుతుందని తెలిపారు. మారిటైమ్ బోర్డు అధికారులు లేవనెత్తిన సమస్యలను సాధ్యమైనంత వేగంగా పరిష్క రించి వాటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే రాష్ట్రంలో నిర్మా ణంలో ఉన్న రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట ఓడరేవులకు రైల్వే లైన్ల పనుల ను కూడా త్వరితగతిన ప్రారంభించాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రీన్ ఫీల్డ్ పోర్టులకు సంబంధించి పోర్టు రైల్వే సైడింగ్‌కు సంబంధించి రైల్వే అధికారులతో చర్చించారు. రామాయపట్నం పోర్టు రైల్వే సైడింగ్‌కు సంబంధించిన పనులు వేగవంతం చేయవల్సిందిగా మంత్రి రైల్వే అధికారులను ఆదేశించారు.. మచిలీపట్నం, మూలపేట పోర్టులకు సంబంధించిన పోర్టు సైడింగ్స్ యొక్క ఇంజనీరింగ్ స్కేల్డ్ ప్లాన్స్ అనుమ తులు త్వరితగతిని ఇవ్వాలని రైల్వే అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఆర్.యువరాజ్, మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, మారిటైం బోర్డు సీఈ జీవీ రాఘవరావు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యం

- ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- గత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని గాలికొదిలింది
- న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఫరూక్
- సబ్సిడీ రుణాల దరఖాస్తుల వెబ్‌సైట్ ప్రారంభం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ సమావేశపు భవనంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మైనారిటీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాల మంజూరు ప్రక్రియ కు సంబంధించి ఆన్‌లైన్ బెనిఫిషియరీ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టం (ఓబీ ఎంఎంఎస్) వెబ్‌సైట్‌ను మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి వరకు ఎన్టీఆర్, చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందన్నారు. వేలాది మసీదులు, దర్గాలు, కబర స్థాన్లు, చర్చిలు తదితర మైనారిటీ ప్రాధాన్యత నిర్మాణాలకు కోట్లాది రూపాయలను ఖర్చు చేసిన ఘనత తమదేనని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్లు, పాస్టర్ల కు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం చెల్లింపులు చేసి ఖాతాల్లో జమ చేశామని, మైనార్టీలపై కూటమి ప్రభుత్వ వైఖరికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మైనారి టీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసిందే తప్ప వారి సంక్షేమం కోసం పైసా విదల్చ లేదని మంత్రి ధ్వజమెత్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మైనార్టీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాలను కూటమి ప్రభుత్వం అందిస్తుందని పేర్కొ న్నారు. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.169.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందుకు దాదాపు సమానంగా రూ.173.02 కోట్ల బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, మొత్తం రూ.342.52 కోట్లు అర్హులైన మైనారిటీల స్వయం ఉపాధికి ఖర్చు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ మరియు ఉపాధి కోసం అదనంగా మరో రూ.24 కోట్లు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. ఉపాధి రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ మైనారిటీల స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు పొందేందుకు ఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ వెబ్‌సైట్ మే 25 వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. మండల స్థాయి, పురపాలక స్థాయి స్క్రీనింగ్, సెలక్షన్ కమిటీలు ఎంపిక చేసిన తర్వాత సదరు బ్యాంకుల్లో లబ్ధిదారుడికి రెండు బ్యాంక్ ఖాతాలు, నాన్ ఆపరేటివ్ ఎస్‌బీ అకౌంట్, జీరో బ్యాలెన్స్ లోన్ అకౌంట్ తెరువపడతాయని తెలిపారు. జిల్లాల వారీగా కలెక్టర్లు అనుమతి ఇచ్చిన అనంతరం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్లు రుణాలు విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రుణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాక వాటికి జియో ట్యాగింగ్ కూడా చేయడం జరుగుతుం దన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఏ ఒక్కరికి రుణం మంజూరు చేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 20,833 మందికి స్వయం ఉపాధి రుణాలు ఇస్తున్నామని తెలిపారు.

# పశుసంవర్ధక రంగ అభివృద్ధికి పునరంకితం

- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు పిలుపు
- ప్రపంచ పశువైద్య దినోత్సవ శుభాకాంక్షలు



అమరావతి(చైతన్యరథం): పశువైద్య రంగం అభివృద్ధికి అందిస్తున్న అవిరళ కృషిని గుర్తు చేసేందుకు ప్రతీ ఏటా ఏప్రిల్ చివరి శనివారం ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పశుసంపద ను కాపాడటంలో పశువైద్యులు కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. పశుసంవ ర్ధక రంగం విప్లవాత్మకంగా అభివృద్ధి చెందాలని,తద్వారా వచ్చేఫలాలు మొద టిగా పేదలకే అందాలని ఆకాంక్షించా రు. ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా పశువైద్యులు, శాస్త్రవేత్తలు, పశుసంవర్ధకశాఖ సిబ్బందికి, పశు గణ రంగ శ్రేయోభిలాషులకు శుభా కాంక్షలు, అభినందనలు తెలుపుతున్న ట్టు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆశయాలు, ఆకాంక్షలకు అను గుణంగా స్వర్ణాంధ్ర 2047ని సాకారం చేసుకునే విధంగా పశుసంవర్ధక రంగ అభివృద్ధికి అందరం పునరంకితమవు దామని పిలుపునిచ్చారు.

# బీసీ యువత ఉన్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- సివిల్ శిక్షణ కేంద్రం ఆకస్మిక తనిఖీ
- పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశం



విజయవాడ(చైతన్యరథం): బీసీ యువత ఉన్నతే సీఎం చంద్రబాబు లక్ష్యమని, కార్పొరేట్‌కు ధీటుగా సివిల్ సర్వీసెస్ శిక్షణ కేంద్రంలో బోధనా సదుపాయాలు కల్పిం చామని బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గొల్లపూడి బీసీ భవన్‌లో బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్‌సర్వీసెస్ శిక్షణ కేంద్రా న్ని మంత్రి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వంట గది, అభ్యర్థుల విశ్రాంతి గదులు, బాత్ రూమ్‌లను పరిశీలించారు. అదే సమయంలో సీ సెట్ పరీక్ష జరుగు తున్న తరగతిని కూడా పరిశీలించారు. ఎంత మంది విద్యార్థుల పరీక్షకు హాజ రయ్యారని కో ఆర్డినేటర్ సాగర్‌ను అడిగి తెలుసుకున్నారు. పక్క గదిలో ఉన్న డిజి టల్ లైబ్రరీని సందర్శించి అక్కడ పలువు రు అభ్యర్థులతో మాట్లాడారు. స్టడీ మెటీరి యల్ సరఫరా, అధ్యాపకుల బోధన, తర గతుల నిర్వహణ గురించి అడిగి తెలుసు కున్నారు. భోజన సదుపాయం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపైనా ఆరా తీశారు. బోధనతోపాటు కార్పొరేట్ శిక్షణ కేంద్రాలకు ధీటుగా డిజిటల్ లైబ్రరీ, ఇతర సౌకర్యాలు కల్పించారని అభ్యర్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

**అపరిశుభ్రతపై ఆగ్రహం**

వంటి గది, విశ్రాంతి గదులు అపరిశు భ్రంగా ఉండడంపై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. రాత్రి భోజనం కోసం టామాటా, ఇతర కూరగాయలు ఉదయమే కోసి సిద్ధం చేయడమే కాకుం డా వాటిపై ఈగలు వాలుతుండటం, ఆ పక్కనే వాడుక నీరు ఉండడంపైనా అస హనం వ్యక్తంచేశారు.పర్యాప్తకిరాని అరటి పండ్లను చూసి అక్కడే ఉన్న బీసీ వెల్ఫేర్ అధికారులపై మండిపడ్డారు. అన్ని గదుల నూ శుభ్రం చేయకపోవడంపైనా మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు గదులు,బాత్‌రూమ్‌లు శుభ్రం చేయించాల ని ఆదేశించారు.ప్రభుత్వం రూపొందించిన చార్ట్ ప్రకారం మెనూ అమలు చేయాలని, ఎప్పటికప్పుడు తయారుచేసిన ఆహారం అందించాలని స్పష్టం చేశారు. ఎంతో ఉన్నత ఆశయంతో సీఎం బీసీ అభ్యర్థు లకు సివిల్స్ శిక్షణ ఇప్పిస్తున్నారని, ఇటు వంటి కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. అనంతరం సివిల్ సర్వీ సెస్ కోచింగ్ అభ్యర్థులతో కలిసి భోజనం చేశారు.అభ్యర్థులు తన దృష్టికి తీసుకొచ్చి న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బీసీ యువత ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నది సీఎం చంద్రబాబు ఆశ యమన్నారు. దీనిలో భాగంగా సివిల్ సర్వీసెస్, డీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా కార్పొరేట్‌కు ధీటు గా ఉచిత శిక్షణ అందజేస్తున్నామన్నారు. సివిల్స్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో బీసీ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# అక్రమార్కులైన ఆరుగురు ప్రభుత్వ వైద్యులపై చర్యలు

- అవకతవకలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే
- సమగ్ర విచారణకు మంత్రి సత్యకుమార్ ఆదేశం




అమరావతి (చైతన్యరథం): బాధ్యాతా యుతమైన పదవుల్లో ఉంటూ దారితప్పి వ్యవహరించారన్న ఆరోపణలొచ్చిన ఆరుగురు ప్రభుత్వ వైద్యులపై సమగ్ర దర్యాప్తు జరిపి తగు క్రమశిక్షణా చర్యల్ని చేపట్టాలని వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్‌యాదవ్ శుక్రవారం ఆదేశం చారు. విధులకు హాజరు కాకుండానే వచ్చినట్లు హాజరు రిజిస్టర్లో సంతకం చేయడం, సంవత్సరం పాటు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం, లంచాలు తీసుకుని తప్పుడు వైకల్య ధృవ పత్రాల్ని జారీ చేయడం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారన్న ఆరోపణలపై విచారణకు మంత్రి ఆదేశం చారు. వీటిలో రెండు ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ప్రాథమిక విచారణ జరపడం గమనార్హం.

**తప్పుడు హాజరు**

గుడివాడలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరా దేవి ఆసుపత్రికి రాకుండా హాజరు రిజిస్టర్లో సంతకాలు చేస్తున్నారంటూ ఒక వ్యక్తి చేసిన ఫిర్యాదును డీఎస్‌హెచ్ ఉన్నతాధికారులు పరిశీలించారు. గతేడాది జనవరి-మార్చి కాలంలో పలు విడతల్లో 22 రోజులు డాక్టర్ ఇందిరా దేవి ఆసుపత్రికి రాలేదని నిర్ధారణయ్యింది. ఆయారోజుల్లో ఆవిడ హాజరు రిజిస్టర్లో సంతకాలు చేశారు. కానీ, ఎఫ్ఆర్ఎస్ సాంకేతికత ద్వారా ఆయా రోజుల్లో సూపరింటెండెంట్ ఒక రోజు మచిలీపట్నంలోనూ,8రోజులు తణుకులో, మరో 13రోజులు విశాఖపట్నంలో ఉన్నట్లు నిర్ధారణయ్యింది. డాక్టర్ ఇందిరాదేవి ఇచ్చిన వివరణ అసమంజసంగా ఉండటంతో నియమాల ప్రకారం తగుచర్యల్ని చేపట్టేందుకు మంత్రి ఆదేశించారు. దీంతో పాటు... హాజరు పర్యవేక్షణలో అలసత్వం వహించిన అప్పటి కృష్ణా జిల్లా డిసిహెచ్ఎస్, ఈ ఫిర్యాదుపై నామమాత్రపు విచారణ జరిపిన అప్పటి కృష్ణా జిల్లా డీఎంహెచ్ఓపై కూడా తగు చర్యల్ని తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

**దీర్ఘకాలిక అనధికార గైర్హాజరు**

ప్రస్తుతం కర్నూలుజిల్లా ఎమ్మిగనూరు ఏరియా ఆసుపత్రిలో సివిల్ సర్జన్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్న డాక్టర్ సుధా అయ్యగారి ఫిబ్రవరి 2022నుంచి ఏడాది పాటు తగిన అను మతులు తీసుకోకుండా విధులకుదూరంగా ఉన్నారు. దీనికి సంబంధించి హేతుబద్ధమైన కారణాలు చూపనందున చర్యల్ని తీసుకునేందుకు మంత్రి విచారణకు ఆదేశించారు.

**లంచాలు తీసుకుని తప్పుడు వైకల్య ధృవ పత్రాల జారీ**

రూ.10,000 నుంచి రూ.25,000 వరకు లంచాలు తీసుకుని ఏలూరు ప్రభుత్వ సర్వజనాసుపత్రిలోని సంబంధిత వైద్యులు తప్పుడు వైకల్య ధృవ ప్రత్రాల్ని జారీ చేశారన్న ఫిర్యాదుపై ఏసీబీ విచారణ జరిపి 5 ధృవపత్రాల జారీ అక్రమమని నివేదిక ఇచ్చింది. దీని ఆధారంగా... సివిల్ అసిస్టెంట్ సర్జన్లు డాక్టర్ ఎన్.రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ టి.రామమోహన్‌రావు, డాక్టర్ స్వర్ణ శ్రీనివాసులపై మేజర్ పెనాల్టీ విధించే దుకు తగు శాఖాపరమైన విచారణ చేపట్టాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు.

**నిర్లక్ష్యంతో నెల్లూరు మునిసిపాలిటీ ఆదాయానికి గండి**

నెల్లూరు మునిసిపల్‌కార్పొరేషన్లో ఆరోగ్యాధికారిగా ఉంటున్న డాక్టర్ పి.వెంకట రమణయ్య కార్పొరేషన్‌కు రావాల్సిన దాదాపు రూ.12కోట్ల ఆదాయం వసూలు విష యంలో నిర్లక్ష్యం వహించారని, ఇందుకు సంబంధించిన అధికారుల పనితీరును పర్య వేక్షించడంలో విఫలమయ్యారని ఏసీబీ నివేదిక ఇచ్చింది.డాక్టర్ వెంకటరమణయ్య ఆరోగ్యశాఖ అధికారి కనుక అతనిపై తగు క్రమశిక్షణా చర్యల్ని చేపట్టేందుకు పురపాల న, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదాన్ని తెలియజేశారు.

# మత్స్యకార్లకు బతుకు భరోసా

- గంగపుత్రుల అభ్యున్నతికి కూటమి కొత్త పథకం
- నేడు ప్రారంభిస్తోన్న సీఎం చంద్రబాబునాయుడు

రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు సారథ్యంలో కూటమి సర్కారు కీలక చర్యలు చేపట్టింది. వీటిలో అత్యంత ముఖ్యమైనది -వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు ఆర్థిక సాయం. 2025 ఏప్రిల్ 26నుంచి వేట నిషేధ భృతి కింద ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ. 20,000 ఆర్థిక సాయం అందిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు అందించినది కేవలం రూ.10,000లు మాత్రమే. ఇప్పుడు దానిని రెట్టింపు చేస్తూ కూటమి ప్రభుత్వం సాయం అందించనుంది. ఈ పథకంతో సుమారు 1.2 లక్షల మత్స్యకార కుటుంబాలకు లబ్ది చేకూరనుంది.

**మత్స్యకారుల జీవితాలను ఛిద్రం చేసిన జగన్‌రెడ్డి**

ఏపీ తీరప్రాంత గ్రామాల్లో, సముద్రం ఒడ్డున, చెరువుల పరిసరాల్లో జీవనం సాగించే మత్స్యకారుల జీవితాలు ఒకప్పుడు స్వావలంబన, గౌరవంతో నిండి ఉండేవి. 2019లో వైసీపీ అధికారంలోకి రావడమే -మత్స్యకారులకు కష్టాలు మొదలయ్యాయి. వైసీపీ తీసుకొచ్చిన జీవో 217తో మత్స్యకారుల జీవనాధారాపై బలమైన వేటుపడింది.

**టీడీపీ హయాంలో స్వర్ణయుగం**

2014-2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం మత్స్యకారుల జీవితాలను సమున్నతరం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, రిజర్వాయర్లు మత్స్యకార సొసైటీలకు అప్పగించారు. ఆక్వా అభివృద్ధిలో భాగంగా పథకం ఉచితంగా చేప పిల్లలను అందించింది, వలలు, పడవలు, ఐస్‌బాక్సులు, ఆటోలు, డీజిల్ సబ్సిడీతో (లీటరుకు రూ.6 వరకు) మత్స్యకారులను వ్యాపారులుగా ఉన్నతస్థాయికి తీసుకెళ్లింది. వేట నిషేధ సమయంలో (ఏప్రిల్ 14 నుండి జూన్ 14 వరకు) రూ.4,500 నగదు, 25 కిలోల బియ్యం, పప్పులు, చింతపండు వంటి నిత్యావసర సరుకులు వారి ఇళ్లకు చేరాయి. చంద్రన్న బీమా ద్వారా మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం, వారి పిల్లల కోసం ఆరు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయబడ్డాయి. బడ్జెట్ కేటాయింపులు 2017-18లో రూ.188 కోట్ల నుండి 2018-19లో రూ.339 కోట్లకు పెరిగాయి. అప్పటి టీడీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఆంధ్రప్రదేశ్ మత్స్య ఎగుమతుల్లో దేశంలో అగ్రస్థానంలో నిలిచింది. సముద్ర ఉత్పత్తుల విలువ రూ.30,000 కోట్ల నుండి రూ.70,000 కోట్లకు చేరింది.

**జీవో నెం.217: మత్స్యకారుల జీవనాధారంపై దాడి**

2019లో వైసీపీ అధికారంలోకి రాగానే, మత్స్యకారుల జీవితాల్లో చీకటి కమ్ముకుంది. జగన్‌రెడ్డి ప్రభుత్వం జీవో నెం.217ని ప్రవేశపెట్టింది. ఇది రాష్ట్రవ్యాప్తంగా వేలాది చెరువులు, రిజర్వాయర్లు, సాగునీటి కాలువలను ఆన్‌లైన్ వేలంలో దళారీలకు, వైసీపీ నాయకులతో సంబంధాలున్న వ్యక్తులకు అప్పజెప్పింది. ఒకప్పుడు సొంతంగా చేపలు పట్టి, వ్యాపారం చేసిన మత్స్యకారులు ఇప్పుడు ఈ కొత్త లీజుదారుల కింద కూలీలుగా మారారు. వారి సాంప్రదాయ కుల వృత్తి నిర్వీర్యమైంది. గ్రామాల్లో జీవనం కష్టతరమై, చాలామంది వేట నిషేధ సమయంలో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లవలసి వచ్చింది. ఈ దుస్థితి మత్స్యకారుల కుటుంబాలను పేదరికంలోకి నెట్టివేసింది.

**వైసీపీ సంక్షేమం కేవలం హడావుడి మాత్రమే**

వైసీపీ ప్రభుత్వం "మత్స్యకార భరోసా" పథకం ద్వారా మత్స్యకారులకు సాయం చేస్తున్నామని గొప్పలు చెప్పింది. కానీ, ఈ పథకాన్ని నీరుగార్చారు జగన్‌రెడ్డి. 2 లక్షల మంది మత్స్యకారులు ఈ వృత్తిపై ఆధారపడినప్పటికీ, కేవలం 1,09,231 మందికి మాత్రమే ఈ సాయం అందింది. రూ.10,000 నగదు సాయం ప్రకటించినప్పటికీ, టీడీపీ హయాంలో అందిన నిత్యావసర సరుకుల పంపిణీని నిలిపివేశారు. రైతు భరోసా, వాహన మిత్ర వంటి ఇతర పథకాల లబ్ధిదారులకు నిషేధ సమయంలో సాయం ఇవ్వకుండా చేసిన జీవో నెం.30 మత్స్యకారుల సంఖ్యను మరింత కుదించింది. చంద్రన్న బీమా పథకాన్ని రద్దు చేసి, రూ.10 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హుదూద్ తుపాను సమయంలో టీడీపీ ఉచిత పడవలు, వలలు, రూ.17.06 కోట్ల పరిహారం అందించగా, వైసీపీ హయాంలో తుపాన్లు, వరదల వల్ల నష్టపోయిన మత్స్యకారులకు ఎలాంటి సాయం అందలేదు. ఈ వైఫల్యాలతో ఆంధ్రప్రదేశ్ మత్స్య ఎగుమతుల్లో అగ్రస్థానాన్ని కోల్పోయింది, మణిపూర్‌వంటి రాష్ట్రాలు రాష్ట్ర ఉత్పత్తులను నిషేధించాయి.

**కూటమి ప్రభుత్వంతో కొత్త వెలుగులు**

2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మత్స్యకారుల జీవితాల్లో మళ్లీ వెలుగు నింపే ప్రయత్నం ఆరంభించింది. జీవో నెం.217ని రద్దుచేసి, మత్స్యకారుల జీవనోపాధిని పునరుద్ధరించేందుకు రూ.540.19 కోట్లు కేటాయించింది. వేట నిషేధ సమయంలో అందించే ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుండి రూ.20,000కి రెట్టింపు చేసింది. 2025 ఏప్రిల్ 26 నుండి 1,22,968 మత్స్యకార కుటుంబాలకు ఈ సాయం అందనుంది. మత్స్యకార సంక్షేమం కోసం రూ.246 కోట్ల బడ్జెట్ కేటాయించి, రూ.245.93 కోట్లను వచ్చే ఆర్థిక సంవత్సరంలో పంపిణీ చేయనుంది. ఈ చర్యలు మత్స్యకారుల్లో నూతన ఆశలను రేకెత్తిస్తున్నాయి. సముద్ర తీరంలో మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయని వారు నమ్ముతున్నారు.

- తోట నిర్మలాజ్యోతి, అనలిస్ట్

# మాట తప్పని ప్రభుత్వం మాది

- ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం
- ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వెల్లడి
- పిఠాపురంలో రూ.100 కోట్లతో పనులు
- 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన
- మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు
- రైతులకు టార్పాలిన్ పట్టలు పంపిణీ



పిఠాపురం(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం సమష్టిగా పనిచేస్తుందని, ప్రజా సం క్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా ప్రధా ని మోదీ మార్గదర్శకంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కలిసి ముందుకు సాగుతామని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శుక్రవారం ఆయన పర్యటించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం పిఠాపురం ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసు పత్రిగా అభివృద్ధి చేసే పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో పిఠాపురం ప్రజల కోరిక మేరకు 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రూ.34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. అదేవిధంగా నూతనంగా రెండు కొత్త బ్లాకులు, ఓపీ వార్డు, మార్చురీ వార్డు, డయాలసిస్, బ్లడ్ బ్యాం క్, ఆధునాతన మెషీన్లు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో నూతనంగా డెర్మటాలజీ, ఈఎన్టీ, ఆప్తమాలజీ, రేడియాలజీ, పాథాలజీ విభాగాలు ఏర్పా టు చేసి అందుకు సంబంధించి 66 కొత్త పోస్టులు మంజూరు చేసినట్లు వివరించారు. గతంలో గొల్లప్రోలు సభలో ఇచ్చిన హామీ మేరకు ఉప్పాడ కొత్తపల్లి మండలంలో సామా న్యులు తక్కువ ఖర్చుతో వివాహాలు జరుపుకునేందుకు వీలుగా రూ.2 కోట్ల అంచనా వ్యయంతో టీటీడీ కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. మరో హామీ చేబ్రోలు సీతారామస్వామి దేవాలయంలో హరికథలు, కార్యక్రమాలు చేసుకునేందుకు వీలుగా రూ.48 లక్షల అంచనా వ్యయంతో కాలక్షేప మందిరం నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. గొల్లప్రోలు మండలంలోని సుమారు 225 సంవత్సరాల చరిత్ర కలిగిన సీతారామస్వామి దేవాలయంలో ప్రాకార మండప నిర్మాణానికి రూ.కోటి 32 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశాం.

## ఉచిత టార్పాలిన్లతో రైతులకు అండ


2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం బీసీలు, కాపు వర్గాల్లోని ఈడబ్ల్యూఎస్ వర్గాల మహిళల ఆర్థాకాభివృద్ధి కోసం ఉచిత ప్రాథమిక కుట్టుమిషన్ల శిక్షణ పథకాన్ని ప్రారంభించింది. ఎంపికైన వారికి కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నాం. ఈ పథకంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలోని 3,456 మంది మహిళలకు రూ.8.64 కోట్ల విలువైన కుట్టు మిషన్లను ఈ రోజు పంపిణీ చేశాం. అకాల వర్షాల ప్రభావం నుంచి రైతులను ఆదుకునేందుకు, పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని చిన్న, సన్నకారు రైతు ల ధాన్యాన్ని రక్షించేందుకు రూ.26 లక్షల వ్యయంతో 2 వేల టార్పాలిన్లు ఉచితంగా అందజేశాం. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతుల సమయాన్ని ఖర్చులను తగ్గించే లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీపై రోటోవేటర్లు, పవర్ టిల్లర్లు, స్ప్రేయర్లు తదితర పరికరాలను పంపిణీ చేశాం. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.18.02 కోట్ల విలువ గల 31 కిలోమీటర్ల పొడవైన 276 సిమెంటు రోడ్లు, రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన 5 కిలోమీటర్ల మేర బీటీ రోడ్లు, రూ.8.68 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన 431 గోకులాలను ప్రారంభించినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకం పనుల ద్వారా సుమారు 20 గ్రామాలను ప్రధాన రహదారులకు అనుసంధానం చేసినట్లు వివరించారు. ఉపాధి హామీ ఇప్పటికే మంజూరైన రూ.21.58 కోట్ల విలువైన రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం. ఈ పనుల ద్వారా 12 గ్రామాలకు ప్రధాన రహదారుల మధ్య అనుసంధానం ఏర్పడుతుందని తెలిపారు.

## త్వరలో రైల్వే వంతెన నిర్మాణం పూర్తి చేస్తాం

పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని జగ్గయ్యచెరువు ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ఆ ప్రాంతంలో మంచినీటి వెతలు తీర్చేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. పారిశుధ్యం, డ్రైన్లు, మురుగు నీటి నిర్వహణ పనులకు చేపట్ట నున్నాం. పిఠాపురం నియోజకవర్గంలో రక్షిత తాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైయిన్ల నిర్మా ణం, వీధి దీపాల నిర్వహణ, పార్కుల అభివృద్ధి కోసం పిఠాపురం మున్సిపాలిటీకి రూ.3 కోట్లు, గొల్లప్రోలు నగర పంచాయతీకి కోటి మంజూరు చేశాం. రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులతో రెండు లక్షల మంది ప్రజలకు లబ్ధి, సుమారు 25 వేల మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. పిఠాపురం రైల్వే వంతెన నిర్మాణం పిఠాపురం ప్రజల చిరకాల కోరిక. ఈ అంశాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే మంజూరు చేశారు. పిఠాపురం ప్రజల రక్షణ మా బాధ్యత. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవ హరించాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు.

## రూ.8.64 కోట్ల విలువైన కుట్టుమిషన్ల పంపిణీ

అంతకుముందు పిఠాపురం నియోజకవర్గం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ.. శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల కు చెందిన 3,456 మంది మహిళలకు రూ.8.64 కోట్లు విలువైన కుట్టుమిషన్లు పంపి ణీ చేశారు. అనంతరం పిఠాపురం నియోజకవర్గ పరిధిలో రైతులకు రూ.1.46 కోట్ల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేశారు. రైతులకు సబ్సిడీ ద్వారా పంపి ణీ చేసిన యంత్రాల్లో డ్రోన్లు, పవర్ టిల్లర్లు, టార్పాలిన్లు, రోటావేటర్లు, బ్యాటరీ స్ప్రేయ ర్లు ఉన్నాయి. పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లిలో నూతనంగా రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించబోతున్న టీటీడీ కళ్యాణ మండపానికి, గొల్లప్రోలులో రూ.1.32 కోట్లతో నిర్మించ తలపెట్టిన సీతారామస్వామి ఆలయ ప్రాకార మండపం, చేబ్రోలులో సీతారామ స్వామి ఆలయ ప్రాంగణంలో రూ.48 లక్షలతో రథశాల, కాలక్షేప మండప నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కళ్యాణ మండపం నిర్మాణ నిమిత్తం ఎకరా స్థలాన్ని విరాళంగా అందించిన విశ్రాంత ఉద్యోగి సాంబశివరావును అభినందించి సత్కరించారు. అనంతరం అక్కడే పలు వినతులు తీసుకున్నారు.




## స్నేహిత్, నేహాంజనికి అభినందనలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో 94వ ర్యాంకు సాధించిన పిఠాపురం పట్టణానికి చెందిన చక్కా స్నేహిత్, ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకు 600 మార్కులు సాధించి రికార్డు సృష్టించిన కాకినాడ విద్యార్థిని యాళ్ల నేహాంజని పవన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పవన్ వారిని అభి నందించారు. కాకినాడ పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కళ్యాణ మండపం శంకుస్థాపనకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో మండలి విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ చైర్మన్ తోట సుధీర్, మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మలబాబు, పిఠాపురం నియోజకవర్గ సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే లు పెండెం దొరబాబు, ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, బీజేపీ ఇన్‌చార్జ్ కృష్ణంరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎస్పీ బిందు మాధవ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





## డీజీపీతో మంత్రి మండిపల్లి సమావేశం

- మాదక ద్రవ్యాలు, ఈగిల్ కార్యాచరణపై చర్చ
- అన్నమయ్య జిల్లాపై దృష్టి పెట్టాలని సూచన

మంగళగిరి(చైతన్యరథం): సరైన పర్యవేక్షణ, నిఘాతో గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం విరివిరిగా తగ్గించి కుటుంబాలు నాశనం కాకుండా యువత, విద్యార్థులు, చిన్నారులు డ్రగ్స్ బారిన పడకుండా పోలీస్ ఉన్నతాధికారులు కార్యా చరణ చేపట్టాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సూచించారు. మంగళగిరి డీజీపీ అధికారిక కార్యాలయంలో డీజీపీ హరీశ్ గుప్తాతో శుక్రవారం సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ప్రత్యేకంగా అన్నమయ్య జిల్లాలో ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఈగిల్) రవికృష్ణని కలిసి రాయచోటి నియోజకవర్గంలో ఈగిల్ దళం కార్యాచరణ ప్రణాళిక అంశాలపై చర్చించారు.



## పశు ఆరోగ్యం, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పశువైద్యులు

**●ప్రపంచ పశువైద్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు**



టెక్కలి (చైతన్యరథం): పశు వైద్య రంగం అభివృద్ధికి అందిస్తున్న అవిరాళకృషిని గుర్తు చేసేందుకు ప్రతీ ఏటా ఏప్రిల్లో చివరి శనివారం ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, వ్యవసాయ మార్కెటింగ్, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పశుసంపదను కాపాడటంలో పశువైద్యులు కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. పశుసవంర్ధన రంగం విప్లవాత్మకంగా అభివృద్ధి చెందాలని, తద్వారా వచ్చే ఫలాలు మొదటిగా పేదలకే అందాలని ఆకాంక్షించారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా పశువైద్యులు, శాస్త్రవేత్తలు, పశుసంవర్ధక శాఖ సిబ్బందికి, పశుగణ రంగ శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర 2047ని సాకారం చేసుకునే విధంగా పశుసంవర్ధన రంగఅభివృద్ధికి అందరం పునరంకితమవుదామన్నారు.

# మత్స్యకార కుటుంబానికి రూ.20 వేలు అందజేత

- **పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**



శ్రీకాకుళం (చైతన్యరథం): రాష్ట్రంలోనే సుదీర్ఘ సముద్ర తీరం సిక్కోలు సొంతం. ఇచ్ఛాపురం నుంచి ఎచ్చెర్ల వరకు ఆరు నియోజకవర్గాల పరిధిలో సముద్ర తీరప్రాంతం ఆవరించి ఉంది. ఇలాంటి ప్రాంతాన్ని పర్యాటకంతో పాటు మత్స్య సంపద పరంగా అభివృద్ధికి కార్యాచరణ చేస్తే తలసరి ఆదాయాన్ని సైతం పెంచవచ్చు. ఈ దిశగా చర్యలు తీసుకుంటే లక్షలాది మందికి జీవనోపాదికి కొదవుండదు. శ్రీకాకుళం జిల్లా నుంచి అత్యధికంగా తీరప్రాంత గ్రామాల నుంచే ప్రజలు వలసలు సాగిస్తున్నారు. సీఎం చంద్రబాబు దృష్టి సారిస్తే వలసల నివారణతో పాటు జిల్లా సమగ్రాభివృద్ధికి అవకాశాలు నిండుగా ఉన్నాయి. మత్స్యకార చేయూత పథకాన్ని శనివారం ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకాకుళం జిల్లాకు వెళ్తున్నారు. జిల్లాలో సముద్ర తీర ప్రాంతం 193 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. జిల్లాలోని 11 మండలాల పరిధిలో 164 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. 65 వేల మంది కుటుంబాలు చేపల వేటనే జీవనోపాధిగా బతుకుతున్నారు. జిల్లాలోని సుమారు 120 రేవుల్లో వీరంతా చేపలవేట సాగిస్తున్నారు. నిత్యం సందడిగా కనిపించే ఈ సముద్ర తీర ప్రాంతమంతా రెండు నెలల పాటు నిర్మానుష్యంగా మారనుంది. మత్స్య సంపద వృద్ధి చెందడానికి వీలుగా ఈ నెల 15 తేదీ అర్ధరాత్రి నుంచి సముద్రంలో చేపల వేట నిషేధం అమల్లోకి వచ్చింది. ఏటా మాదిరిగానే జూన్ 14 తేదీ అర్ధరాత్రి వరకు గంగపుత్రులు వేటకు దూరం అవుతారు. దీంతో 61 రోజుల పాటు మత్స్యకారులకు బతుకు భారం కానుంది.

**ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ.20 వేలు :** ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, వజ్రపుకొత్తూరు, సంతబొమ్మాళి, పోలాకి, గార, రణస్థలం, ఎచ్చెర్ల, శ్రీకాకుళం సముద్ర తీర ప్రాంతాల్లో ఎక్కువగా మత్స్యకారులు ఉన్నారు. వేట విరామ సమయంలో జీవనోపాధికి ప్రత్యామ్నాయ అవకాశాలు లేకపోవడంతో సగానికి పైగా కుటుంబాలు వలస వెళ్తున్నాయి. మత్స్య సంపదను విక్రయించడం ద్వారా కుటుంబానికి మహిళలు అండగా ఉంటారు. వేట విరామంతో ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడటంతో ఇబ్బందులు తప్పడం లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం మత్స్యకార భృతి రెట్టింపు చేయడంతో ఊరట లభించిందని చెబుతున్నారు. గత ప్రభుత్వ పాలకులు రూ.10 వేలు సాయం అందించగా కూటమి సర్కారు ఈ ఏడాది నుంచి రూ. 20 వేలు ఇవ్వనుంది. దీంతో మత్స్యకారుల ఆనందానికి అవధులు లేవు.

**మత్స్యకారులకు ఆర్థిక చేయూత :** ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం సముద్ర తీరంలో మత్స్యకార చేయూత పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం మధ్యాహ్నం ప్రారంభించనున్నారు. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఆర్థికంగా చేయూత ఇవ్వాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఖాతాలో రూ. 20 వేలు జమ చేసేలా ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మత్స్యకార చేయూత పథకం ప్రారంభించిన క్షణాల్లో రాష్ట్రంలోని మత్స్యకారుల ఖాతాల్లోకి రూ.258 కోట్ల జమ కానుంది.

**మత్స్యకారులతో మమేకం కానున్న సీఎం :** అలాగే ఈ ప్రాంతానికి చంద్రబాబు రావడంతో స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డిని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారులతో మమేకమవుతా వారి సమస్యలపై దృష్టి సారించనున్నారు.

# ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు



విశాఖపట్నం (చైతన్యరథం): జమ్ముకశ్మీర్లో పహల్గామ్ ఉగ్రదాడిలో అమరుడైన విశాఖ వాసి జేఎస్ చంద్రమౌళి అంత్యక్రియలు ముగిశాయి. అంత్యక్రియలకు భారీగా బంధువులు, ప్రజలు తరలివచ్చి చంద్రమౌళికి కన్నీటి వీడ్కోలు పలికారు. శుక్రవారం ఉదయం పాండురంగాపురంలోని ఆయన స్వగృహం నుంచి అంతిమయాత్ర మొదలవగా.. భారీగా ప్రజలు ఇందులో పాల్గొన్నారు. కూటమి నేతలు కూడా చంద్రమౌళి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంతకుముందు చంద్రమౌళి నివాసం వద్ద హోంమంత్రి అనిత ఆయన పార్థివదేహానికి నివాళు లర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అలాగే మంత్రి సత్య కుమార్, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు అంతిమయాత్రలో పాల్గొని చంద్రమౌళి పాడి మోసారు. అశ్రునయనాల నడుమ చంద్రమౌళి అంత్యక్రియలు పూర్తి అయ్యాయి. జ్ఞానాపురం స్మశాన వాటికలో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో చంద్రమౌళి అంత్యక్రియలు నిర్వహించారు. చంద్రమౌళిని కడసారి చూసేందుకు బంధువులు, వేలాదిగా ప్రజలు అక్కడకు అయితే ఉగ్రదాడి అనంతరం స్వగ్రామానికి చేరుకున్న చంద్రమౌళి పార్థివదేహాన్ని గత మూడు రోజులుగా మార్చురీలోనే ఉంచారు. శనివారం ఉదయమే ఆయన పార్థివదేహాన్ని నివాసానికి తరలించారు. అయితే ఆయన మృతదేహాన్ని చూసిన తర్వాత భార్య, ఇద్దరు కుమార్తెలు చలించిపోయారు. ఎంతో అందంగా ఉండే తమ తండ్రి ముఖం.. ఉగ్రవాదుల తూటాలకు ఛిద్రమైపోవడాన్ని వాళ్లు జీర్ణించుకోలేకపోయారు. తండ్రి మృతదేహాన్ని పట్టుకుని కన్నీరుమున్నీరుగా విలపించడం అక్కడున్న ప్రతి ఒక్కరినీ కదిలించింది. అలాగే భార్య నాగమణి కూడా భర్త ముహాన్ని చూసి తట్టుకోలేకపోయింది. ఛిద్రమైన భర్త ముహాన్ని చూసిన వెంటనే వెనకడుగు వేసింది. భర్త పార్థివదేహాన్ని చూసి నాగమణి హృదయవిదారకంగా రోదించడం అందరినీ కంటతడి పెట్టించేలా చేసింది.

# పేదలకు అండగా సీఎం సహాయనిధి
## చెక్కులు అందజేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): పేదలకు అండగా సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని రాష్ట్ర స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. నియోజకవర్గానికి చెందిన పలువురికి శుక్రవారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మంత్రి గుమ్మడి సంధ్యారాణికి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఆనారోగ్య సమస్యల సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో దోహదపడిందని వారు పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు సకాలంలో ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా కృషి చేస్తుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రతి వ్యక్తికి మద్దతు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు.

### జనజాతీయ క్రీడా మహోత్సవంలో ఆదివాసీ విలుదుప్రదాన పోటీలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన సంక్షేమశాఖ రాష్ట్రంలోని 27.39 లక్షల గిరిజనుల (ఎస్.టి.) సమగ్ర సామాజిక–ఆర్థిక అభివృద్ధికి కట్టుబడి ఉందని, రాష్ట్రంలో మొత్తం (34) షెడ్యూల్డ్ తెగలు, వాటిలో (11) ప్రత్యేకంగా బాధపడే తెగలు ఉన్నారని, వీరి అభివృద్ధి కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పలు పథకాల ద్వారా అండగా ఉన్నాయని రాష్ట్ర రాష్ట్ర స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా, రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి గిరిజన కళా ప్రదర్శనలు, నృత్యోత్సవాలు, ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు, గిరిజన పండుగలు విశాఖపట్నం, విజయవాడ ప్రాంతాల్లోని వివిధ చోట్ల నిర్వహించబడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.

# మే 8న విశాఖలో తలసేమియా రన్

విజయవాడ (చైతన్యరథం): తలసేమియా బాధితుల కోసం మే 8న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్ నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. విజయవాడలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ గొప్ప లక్ష్యం కోసం ఈ రన్ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో పాల్గొని తలసేమియా బాధితులకు అండగా వుంటామన్న భరోసా కల్పిద్దామని పిలుపునిచ్చారు. "ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, విపత్తు నిర్వహణ, ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలు చేస్తున్నాం. చాలా మందికి తలసేమియా వ్యాధి గురించి అవగాహన ఉండదు. ఈ వ్యాధి బాధితుల కోసం 25 పడకలతో తలసేమియా సెంటర్ ప్రారంభించాం. ఈ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి నెలా రక్త మార్పిడి చేయాలి. మనం చేసే గొప్ప సేవ రక్తదానమే.. అందరూ 4 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి. తలసేమియా బాధితుల కోసం ఈ రన్లో పాల్గొని వారికి భరోసా కల్పిద్దాం. ఒక్క పరుగు వంద జీవితాల్లో వెలుగునిస్తుంది" అని భువనేశ్వరి అన్నారు.

### రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు, దోమతెరలు పంపిణీ




కురుపాం (చైతన్యరథం): మన్యం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ మంచుపల్లి శ్రీరాములు ఆధ్వర్యంలో ప్రతినెల ఒక సామాజిక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగా శుక్రవారం కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గౌరవనీయులు ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో 40 మంది నిరుపేదలకు దుప్పట్లు, వేసవికాలం అయినందున 40 దోమతెరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిరుపేదలకు వంట పాత్రలు, భోజనానికి కంచాలు, గ్లాసులు ఇచ్చేందుకు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు హామీ ఇచ్చారు. ఈసందర్భంగా మన్యం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీరాములుకి ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ కడ్రక కళావతి, నియోజకవర్గ మహిళ కార్యదర్శి వెంపటాపు భారతి, రెడ్ క్రాస్ సొసైటీ నుండి ఏపీఆర్జేసీ ప్రిన్సిపాల్ యుగంధర్, రిటైర్డ్ హెడ్మాస్టర్స్ జగన్నాథరాథో, గుడ్ల హరిప్రసాద్, పైడా కొండలరావు, దొరబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యు కొత్తపల్లిలో టీటీడీ కళ్యాణ మండపానికి ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన



జగ్గంపేట (చైతన్యరథం): పిఠాపురం నియోజకవర్గం యు కొత్తపల్లి మండల హెడ్ క్వార్టర్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, టీటీడీ పాలక మండలి సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మంగళ వాయిద్యాలతో, వేద పండితుల మంత్రోచ్ఛారణతో ఘనంగా స్వాగతం పలికి అనంతరం భూమి పూజ చేసి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసనసభ్యు పంతం నానాజీ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ మరెడ్డి శ్రీనివాస్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్యూబిక్ మీటర్ చెరువు మట్టి రూపాయికే

● రైతులకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశం



పాలకొల్లు (చైతన్యరథం): రైతుల అవసరాల కోసం చెరువుల్లో పూడిక తీసిన మట్టిని, క్యూబిక్ మీటర్ 1 రూపాయికే, రైతులకు సరఫరా చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అనుమతించారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. చెరువుల్లో పూడిక తీయడంతో పాటు, రైతుల పంటపొలాలకు సారవంతమైన మట్టి కూడా లభిస్తుందని అన్నారు. శుక్రవారం విజయవాడ జలవనరుల క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత 6 ఏళ్ళ నుండి సీఈ స్థాయి నుండి, కింది స్థాయి ఏఈఈ ఉద్యోగుల వరకు, పదోన్నతులకు నోచుకోని, 466 మందికి పదోన్నతులు కల్పించామని, అదేవిధంగా సాగునీటి నిర్వహణలో అత్యంత కీలకమైన లష్కర్లకు గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ఏడాది జీతం బకాయిల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు 9 కోట్ల 57 లక్షలు విడుదల చేసారని తెలిపారు. అదేవిధంగా ప్రాధాన్యతా ప్రాజెక్టుల్లో పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో జలవనురుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, ఈఎన్సి ఎం.వెంకటేశ్వరరావు, ఆయా ప్రాజెక్టుల సిఈలు, ఎస్ఈలు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



పెడన (చైతన్యరథం): గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజలు, పార్టీ నేతల నుండి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలపై సంబంధిత అధికారులకు చరవాణి నుండి ఆదేశించి, సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు ప్రజల మధ్య అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఎన్డీయే కూటమి పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలన్నదే మా ఆకాంక్ష, అలాగే పెడన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలే మా లక్ష్యమని, అయితే గత ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, అభివృద్ధి కార్యక్రమాలకు పాతర వేసిందన్నారు. దీని వలన మా ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి ప్రజల నుండి పెద్ద ఎత్తున రోడ్లు, డ్రైన్లు, స్ట్రీట్ లైట్లు, మంచినీటి సమస్యలు పరిష్కరించమని ప్రజలు పెద్ద ఎత్తున అర్జీలు ఇస్తున్నారు. వాటిన్నిటి పరిశీలించి, అధికారుల సహకారంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

## వీధి కుక్కల నియంత్రణలో రాజమండ్రి రాష్ట్రానికి రోల్ మోడల్

●రేబీస్ రహిత రాజమండ్రికి కృషి చేస్తున్నాం : ఆదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



రాజమండ్రి సిటీ మీలో కొత్తగా 500 పెన్షన్లు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): వీధి కుక్కల నియంత్రణలో రాజమండ్రి ఎబిసి సెంటర్ రాష్ట్రానికే రోల్ మోడల్ అని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. క్వారీ మార్కెట్ సెంటర్ లోని ఎబిసి సెంటర్‌ను శుక్రవారం ఆయన తెలుగుదేశంపార్టీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి నగరంలో వీధి కుక్కల బెడద లేకుండా చేసేందుకు 101 కెనాల్స్ ద్వారా కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు. గతంలో ఇన్ని కెనాల్స్ లేవని కూటమి అధికారంలోకి రాగానే ఎక్కడికక్కడ వీటి సంఖ్య పెంచామని ఆయన చెప్పారు. ఎబిసి సెంటర్ లో అన్ని మౌళిక సదుపాయాలు, వైద్య సిబ్బంది ఉన్నట్లు ఆయన చెప్పారు. మిగతా కార్పొరేషన్లలో ఇలా చేసినా రాజమండ్రి ఎబిసి సెంటరులో మాత్రం కుక్కల నియంత్రణకు అద్భుతమైన రీతిలో చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. గతంలో ఒక ఆపరేషన్ థియేటర్ ద్వారా రోజుకు 20,25 కుక్కలకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు చేసేవారని సమస్య తీవ్రతను గుర్తించి ప్రస్తుతం రెండవ ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి తద్వారా రోజుకు 50 వీధి కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. ఇక్కడి కుక్కలను అధికారులు, సిబ్బంది చాలా బాగా చూసుకుంటున్నారని, తిండి, తాగు నీరు ఇస్తున్నారని అభినందించారు. నగరంలో సుమారు 20 వేల వీధి కుక్కలు ఉన్నాయని, వాటి సంఖ్య పెరగకుండా, మరో వైపు వాటివల్ల ప్రజలకు ప్రమాదం లేకుండా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీనిలో భాగంగా ప్రతినెలా మొదటి శనివారం 200 కుక్కలకు యాంటీ రేబీస్ వాక్సినేషన్ చేస్తున్నారని చెప్పారు. వేసవికాలంలో ప్రజలపై వీధి కుక్కల దాడి తీవ్రతను గుర్తించి తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఒకవైపు ప్రజలను అప్రమత్తం చేస్తూ మరోవైపు కుకకలకు యాంటీ రేబీస్ వాక్సినేషన్ చేయడం, ఇంకోవైపు వాటి సంఖ్య పెరగకుండా ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు చేయడం వంటి చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఎక్కడ వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందో తమకు తెలియచేస్తే తక్షణం నివారణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

తాము కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. టూరిజం హబ్‌గా మార్చడం, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామనిచెప్పారు.ఇంటి పెద్ద చనిపోతే వెంటనే భార్యకు కొత్త పెన్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2003 డిసెంబర్ నుంచి అవకాశం కల్పించడంతో ఒక్క రాజమండ్రిలోనే 303 కొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని వీటిని బహుశా మే నెల నుంచి ఇచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ విధంగా సుమారు 500 కొత్త పెన్షన్లు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. అర్హులు వెంటనే సచివాలయానికి వెళ్లి పెన్షన్ కోసం నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. గతంలో వైసీపీ పాలనలో ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదని ఆయన విమర్శించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అధికారులను హెచ్చరించారు. గన్నవరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమెల్యే యార్లగడ్డ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. నాగార్జునసాగర్ కాలువ అక్రమణల కారణంగా వియన్.పురంకాలనీ ప్రాంతాలతోపాటు, పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయభూములు నీట మునుగుతున్నాయని ఆక్రమణలు తొలగించాలని రైతులు కోరారు. దావాజీగూడెంలో రహదారి, మరి కొన్ని అంతర్గత రహదారులను పునర్నిర్మించాలని స్థానికులు కోరగా నెల రోజుల్లో రోడ్ లు నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముందుగా పదవతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ను అభినందించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో గన్నవరం నియోజకవర్గం రాష్ట్రంలోనే రెండవస్థానంలో ఉందని ఇదే స్ఫూర్తితో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో చిన్నచిన్న సమస్యలు వెంటనే సరిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యుత్ వైర్లు కిందకు వేలాడటం వల్ల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంటుందని నియోజకవర్గంలో విద్యుత్ వైర్లు కిందకు వేలాడకుండా, వంగిపోయిన విద్యుత్ స్తంభాలు నెలరోజుల్లో సరిచేయాలని ఆదేశించారు. నియోజకవర్గం వ్యాప్తంగా విద్యుత్ సమస్యలపై నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య,బీజేపీ రైతుమోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, చిరుమామిళ్ల సూర్యం, టీడీపీ నాయకులు జాస్తి శ్రీధర్, కొమ్మరాజు సుధీర్, మద్దినేని వెంకటేశ్వరరావు, వేములపల్లి శ్రీనివాసరావు, గుండపనేని ఉమప్రసాద్, వడ్లాణం హరిబాబు, పాలడుగు నాని, చిమాట రవివర్మ, పడమట రంగారావు, బాపులపాడు, విజయవాడ రూరల్, ఉంగుటూరు మండలపార్టీ అధ్యక్షులు వరుసగా దయాల రాజేశ్వరరావు, గొడ్డళ్ళ చిన్న రామారావు, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, ఎంవియల్ ప్రసాద్,తహసీల్దార్ శివయ్య, ఎండివో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం): పట్టణంలోని సచివాలయం-3లో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... మహిళలు తమ స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మహిళల అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, శిక్షణ అనంతరం వారికి ఉచిత కుట్టు మిషన్ అందించడం జరుగుతుందని ఎరిక్షన్ బాబు తెలిపారు. మహిళలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్, శిక్షణ సిబ్బంది, అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయండి : నెట్టెం రఘురాం

- ముఖ్యమంత్రి విన్నవించిన ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు



జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజల దశాబ్దల నాటి కల అయిన ముక్త్యాల ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన ప్రారంభించాలని, ఈ పథకం ద్వారా జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లోని 38,627 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని మరియు 30 గ్రామాలకు త్రాగునీటిని అందించవచ్చునని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కోరారు. శుక్రవారం నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చిన రఘురాం పలు అంశాలను పరిష్కరించాలని కోరారు. అనంతరం రఘురాం మీడియాతో మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రిని కలవడం జరిగిందని, ముక్త్యాల ఎత్తిపోతల పథకాన్ని తిరిగి ప్రారంభించాలని కోరడం జరిగిందన్నారు. గత టీడీపీ హయాంలో నిధులు ఇచ్చినప్పటికి అనంతరం వచ్చిన వైసీపీ పనులను అటెకెక్కించిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి దృష్టికి అంశాలలో "జగ్గయ్యపేట-ముక్త్యాల వెళ్లే రహదారికి మధ్యలో వున్న పాలేటి బ్రిడ్జి గతేడాది కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతింది, దాని స్థానంలో హైలెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. ముక్త్యాల- మాదిపాడు మధ్యలో కృష్ణా నదిపై నిర్మితమవుతున్న బ్రిడ్జికి ఖమ్మం నుంచి గండ్రాయి, జగ్గయపేట, ముక్త్యాల వరకు ఖమ్మం నేషనల్ హైవేకి కలిపి,మాదిపాడు నుంచి సత్తెనపల్లి దగ్గర వున్న నేషనల్ హైవేకి కనెక్ట్ చేయాలని కోరారు. తమ అవసరాలకు ఉన్న ఆస్తులను అమ్ముకోలేక, తనఖా పెట్టుకోలేక, ఆస్తులు ఉండి, ఉందో లేదో తెలియక ఇబ్బంది పడుతున్న ఈనాం భూముల యజమానుల సమస్యను శాశ్వత హక్కు కల్పించి వారి భూములపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలి." అని రఘురాం కోరారు.

# ప్రజలిచ్చే అర్జీలను కాగితాల్లా చూడకండి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

- ప్రజల అంతరంగాన్ని గ్రహించినప్పుడే వారి ఫిర్యాదులకు అధికారులు న్యాయం చేయగలరు
- క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి, కూటమినాయకులు.



చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రజలిచ్చే అర్జీలు కేవలం కాగితాలు మాత్రమే కాదని, వాటిలో అనేకమంది వేదన, ఎప్పటినుంచో వారు అనుభవిస్తున్న బాధలు, అనేక అపరిష్కృత సమస్యలు ఉంటాయనే వాస్తవాన్ని అధికారులు గ్రహించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. పట్టణంలోని చీరాల రోడ్డులో మజీమంత్రి రజనీ మరిది విడుదల గోపికి సంబంధించిన లేఅవుట్ కి ఎటువంటి అనుమతులు లేవు అని అది అనధికారంగా గత ప్రభుత్వంలో నిర్మించి ప్రజలను మోసం చేశారని మల్లెల శివనాగేశ్వరరావు మరియు కొంతమంది ప్రత్తిపాటి దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రజల అంతరంగాన్ని గ్రహించినప్పుడే, వారి ఫిర్యాదుల పరిష్కారంపై యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన కూటమినాయకులతో కలిసి గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి, అప్పటికప్పుడే వాటి పరిష్కారంపై అధికారులకు సూచనలు చేశారు. విద్యార్థులు లేరంటూ తమ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని, పాఠశాలలో 25మంది విద్యాభ్యాసం చేస్తున్నారని పురుషోత్తమపట్నం గ్రామస్తులు ప్రత్తిపాటికి తెలియచేశారు. సమస్యను డీఈవో దృష్టికి తీసుకెళ్లిన ప్రత్తిపాటి, గ్రామస్తుల విజ్ఞప్తిని పరిశీలించి, పాఠశాలను కొనసాగించాలని కోరారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని, విద్యార్థులకు న్యాయం చేస్తానని డీఈవో ప్రత్తిపాటికి తెలియచేశారు. ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేసిందని, అర్హులైన వారిని గుర్తించి పింఛన్లు అందించాలని ప్రత్తిపాటి సెర్ప్, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఒంటరిమహిళలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల్లో ఎవరికీ అన్యాయం జరగడానికి వీల్లేదని మాజీమంత్రి స్పష్టంచేశారు. సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల్ని త్వరగా గుర్తించి, రుణాలు అందించాలని ప్రత్తిపాటి బ్యాంకర్లకు సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : కన్నా లక్ష్మీనారాయణ




సత్తెనపల్లి (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం నియోజకవర్గంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు తన దృష్టికి కొన్ని సమస్యలు. గృహ,పెన్షన్, వైద్యం ఇలా సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

# దేశాభివృద్ధి చూసి ఓర్వలేక పాకిస్తాన్ ఈ దాడిని ప్రోత్సహించింది

- ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో మానవహారం




విజయవాడ (చైతన్యరథం): దేశ ప్రజలందరూ ఐక్యంగా వుండటం, దేశాభివృద్ధి చూసి ఓర్వలేక ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ సహకారంతో పహల్గాంలో ఉగ్రవాదులు టూరిస్టులపై దాడికి పాల్పడ్డారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ (విజయ) చైర్మన్ చలసాని ఆంజనేయులతో కలిసి గురువారం మిల్క్ ఫ్యాక్టరీలో పహల్గాంలో ఉగ్రవాదులు టూరిస్టులపై జరిపిన దాడిని ఖండిస్తూ, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మానవహారం నిర్వహించారు. ఉగ్రవాదం నశించాలి, దోషులను శిక్షించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ఆధ్వర్యంలోనే ఈ దాడి జరిగిందని భారతదేశం గట్టిగా విశ్వసిస్తుందన్నారు. ఈ ఉగ్రదాడిలో అమాయకులు చనిపోవడం దేశ ప్రజలందర్నీ కలిచివేసిందన్నారు. కులమతాలకు అతీతంగా దేశ ప్రజలందరితో పాటు కాశ్మీర్ ప్రాంత ప్రజలు కూడా శాంతినే కోరుకుంటూ ఈ దాడిని ఖండించారని తెలిపారు. ఇలాంటి దాడుల చేసి దేశ ప్రజల ఐక్యతను విచ్ఛనం చేయలేరని తెలిపారు. సైనిక దుస్తుల్లో వచ్చి ఇలాంటి దాడులకి పాల్పడిన దోషులను త్వరలోనే పట్టుకుని కేంద్రం ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం భద్రత పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఉగ్రవాదుల దాడుల మృతి చెందిన మృతుల కుటుంబాలకు దేశ ప్రజలందరూ అండగా వుంటారని తెలిపారు. ఈ ఉగ్రవాదుల దాడిలో గాయపడిన వారికి సానుభూతి తెలుపుతూ, మృతి చెందిన వారికి సంతాపం తెలియపర్చారు. మృతి చెందిన వారిపవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడి రానీయొద్దు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ హెడ్ వాటర్ వర్క్స్‌లో పర్యటన



గుడివాడ (చైతన్యరథం): ప్రస్తుత వేసవి కాలంలో గుడివాడ ప్రజలు త్రాగునీటి ఎద్దడి ఎదుర్కోకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పట్టణంలోని హెడ్ వాటర్ వర్క్స్ ను అధికార యంత్రాంగంతో కలిసి ఎమ్మెల్యే రాము శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త, పాత సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో మోటార్ల ద్వారా నీటిని నింపే ప్రక్రియను పరిశీలించారు.ట్యాంకులో నీటి సామర్థ్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అదనపు మోటర్లు ఏర్పాటు చేసి, వేగవంతంగా ఎస్.ఎస్ ట్యాంకుల్లో నీటిని నింపాలని అధికారులకు సూచించారు. అనంతరం పట్టణ అభివృద్ధి, శానిటేషన్ మెరుగు, తదితర ప్రజా సమస్యలపై పురపాలక సంఘ కార్యాలయంలో.... అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు.శానిటేషన్ మెరుగు, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంపై అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడారు.... వేసవిలో ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడడానికి అనేక రకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మున్సిపల్ అధికార యంత్రాంగామంతా నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కొత్త ఎస్ఎస్ ట్యాంకుతో పాటుగా, పాత ఎస్ఎస్ ట్యాంక్ అందుబాటులోకి రావడంతో...1485 మిలియన్ లీటర్ల నీటిని నిల్వ చేసే వేసులుబాటు లభించిందన్నారు.రాబోవు మూడు నెలలు ప్రజలకు త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. రాబోవు రోజుల్లో గుడివాడలో ట్యాంకర్లు లేకుండా ప్రజలకు త్రాగునీరు అందించడమే తన లక్ష్యమన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం, రోడ్ల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రత, డ్రైనేజీల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. త్వరలో గుడివాడలో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే రాము తెలిపారు. రాష్ట్రం నుంచే కాక కేంద్రం నుంచి కూడా నిధులు సాధించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నామన్నారు. గుడివాడ అభివృద్ధిపై రాబోవు రోజుల్లో ప్రజలు మంచి న్యూస్ వింటారని ఎమ్మెల్యే రాము చెప్పారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని... ప్రజల సహకారంతో స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఉద్ఘాటించారు.

# వేమూరు పబ్లిక్ గ్రీవెన్స్ సెల్‌కు విశేష స్పందన



కొల్లూరు (చైతన్యరథం): మండలంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ సెల్‌కు విశేష స్పందన లభించింది. శనివారం వేమూరు నియోజకవర్గం, కొల్లూరు మండలంలోని ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ నందు పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ నందు ప్రజల నుంచి పెద్దఎత్తున అర్జీలు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ఆ సమస్యలను పరిష్కరించాలని ఆనందబాబు కోరారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి : గొట్టిపాటి లక్ష్మీ



దర్శి (చైతన్యరథం): ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు చొరవ తీసుకుని ప్రతి సమస్యను పరిష్కరించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. కురిచేడు మండల కేంద్రమైన కురిచేడులోని వాణి కల్యాణ మండపం నందు శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ... ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రతివారం ప్రజాదర్బార్ ప్రతి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. దీని ద్వారా ప్రజలు నేరుగా సమస్యలు చెప్పుకోవచ్చు అన్నారు. చిన్నచిన్న సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అయ్యే విధంగా అధికారులకు సూచనలు చేస్తున్నామన్నారు. ప్రజలను కార్యాలయాలు చుట్టూ తిప్పుకోవద్దని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలు, విద్యుత్ సమస్యలు, పెన్షన్లు, డెత్ సర్టిఫికెట్లు, ఆదాయం సర్టిఫికెట్లు, పాసుబుక్కులు ఇలా ఏ సమస్యనైనా తక్షణమే పరిష్కరించాలని, ప్రజలకు జవాబుదారులుగా అధికారులు పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రోజులో 15 గంటలు ప్రజల కోసం ప్రజల అవసరాలకు తీర్చేందుకు, పాలనను గాడిలో పెట్టేందుకు పడుతున్న కష్టం మనం చూస్తున్నాం. 10 నెలల కాలంలో అనేక అద్భుతాలు సృష్టించారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల అవసరాలు తీరుస్తూ మంచి ప్రభుత్వంగా ముందుకు వెళుతున్నారు. ముఖ్యమంత్రి కష్టాన్ని ప్రజల వరకు చేర్చే బాధ్యత మనం తీసుకోవాలని, చిన్న చిన్న పనులపై వచ్చే ప్రజలను ఇబ్బందులు పడకుండా పరిష్కరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో అధికారులపై వేధింపులు ఉండవని, దౌర్జన్యాలు, దందాలకు తావు లేదన్నారు. ప్రజలు సైతం తమ సమస్యల పరిష్కారానికి కొంత సహనంగా వ్యవహరించి అధికారులతో సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీని కూడా ప్రకటించిందని తద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు అందుతున్నాయని, ఇలా మన మంచి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఆమె కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**● అధికారులతో కలిసి ప్రజాదర్బార్ నిర్వహించిన టీడీపీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**




కనిగిరి (చైతన్యరథం): ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారాలు కనుగొనే ఉద్దేశంతో అమరావతి గ్రౌండ్స్‌లో ప్రజాదర్బార్ నిర్వహించినట్లు టీడీపీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పలువురి నుంచి పెద్దఎత్తున అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయమని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి చిన్న సమస్యను గౌరవంతో స్వీకరించి, ఆ సమస్యలకు పరిష్కారం చూపేందుకు మా కృషి కొనసాగుతుందన్నారు. మండలాల వారీగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, వీలైన సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపేలా అధికారులను ఆదేశించారు. వినతులపై శాఖల అధికారులతో ప్రత్యక్షంగా చర్చించి, వాటిని తక్షణమే పరిష్కరించే ప్రయత్నం చేశారు. పరిష్కారానికి మరింత సమయం అవసరమైన అంశాలను పరిశీలించి సంబంధిత శాఖలకు బదిలీ చేశారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను స్వయంగా పర్యవేక్షించి, అధికారులతో ఫాలో అప్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొంతమంది అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సహించబోమని ఇలాంటివి మరలా పునరావృతమైతే సహించేది లేదు అని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అధికారులు పనిచేయాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండానే వారి సమస్యలకు పరిష్కారం అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, విద్యుత్, జలవనరులు, వ్యవసాయ, వెలుగు, మండల ప్రజా పరిషత్, విద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ ఉగ్రవాది దాడి పిరికిపందచర్యగా అభివర్ణించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

ఉదయగిరి (చైతన్యరథం): కాశ్మీర్‌లోని పెహల్గాంలో ఉగ్రవాదులు అమాయక పర్యాటకులపై జరిపిన దాడిని పిరికిపంద చర్యగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అభివర్ణించారు. గురువారం ఎమ్మెల్యే ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన కావలివాసి సోమిశెట్టి మధుసూదన్‌రావు పార్థివ దేహానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మీడియాతో మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన మధుసూదన్ రావు పేద కుటుంబం నుంచి ఉన్నతంగా ఎదిగి మంచి వ్యక్తిత్వం గల ఆయన మృతి చెందడం దురదృష్టకరమన్నారు. భార్య బిడ్డల కళ్ళముందే ఇలాంటి ఘటన జరగడం వారి ఆవేదన బాధ వర్ణాతీతం అన్నారు. ఇటువంటి సమయంలో భారతీయులందరూ దేశానికి మద్దతు పలకాలన్నారు. కులమత రాజకీయాలు పక్కనపెట్టి అందరం ఏకమవుదాం ఉగ్రవాదులను అంతమొందిద్దాం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశ రక్షణ కోసం భద్రత కోసం ఎలాంటి నిర్ణయం తీసుకున్న ప్రజలందరం అండగా నిలుద్దాం అన్నారు.

# పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిని అభినందించిన టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు

నెల్లూరు (చైతన్యరథం): పదవ తరగతిలో 47 డివిజన్ టాపర్ కుడిమి మధుప్రియ 600 మార్కులు గాను 590 మార్కులు సాధించిగా శుక్రవారం టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జ్ గణేష్ కుమార్ అభినందించారు. విద్యార్థిని కుడిమి మధుప్రియ ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ స్ఫూర్తితోనే ఇంటర్‌లో సైతం మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలని నేతలు ఆకాంక్షించారు. మధుప్రియ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు అద్దంక చంద్రశేఖర్, సిద్ధ కళాచారి, కంచి కృష్ణ, మురళిరెడ్డి, కంచి రాధాకృష్ణ, మధనంభేటి మునిశేఖర్, మునికుమార్, సురేందర్ సింగ్, కంచి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్‌లు అందజేసిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల (చైతన్యరథం): సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు ఎంతో అండగా నిలుస్తుందని, పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ ఒక సంజీవని అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య వ్యాఖ్యానించారు. శనివారం నియోజకవర్గంలోని పలువురికి సీఎం సహాయ నిధి నుంచి 16 మందికి మంజూరైన రూ.25.83 లక్షల చెక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎం.ఎం. కొండయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతిఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని, ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకి బాధితులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు విపిఆర్ భరోసా

**● హాజరు కానున్న ఎంపీ వేమిరెడ్డి, కావలి ఎమ్మెల్యే వెంకట కృష్ణారెడ్డి**



కావలి (చైతన్యరథం ): నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు భరోసానిస్తూ.. వారిలో ఆత్మ విశ్వాసం నింపేలా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చేపడుతున్న బృహత్తరకార్యం ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం కావలి నియోజకవర్గానికి చేరుకుంది. ఈ నెల 27న ఆదివారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించనుండగా.. అందుకు సంబంధించి అన్ని వసతులు కల్పిస్తున్నారు. సభా ఏర్పాట్లు సాగుతుండగా.. ఇప్పటికే సభా ప్రాంగణానికి ట్రై సైకిళ్లు చేరుకున్నాయి. అదేవిధంగా కావలి నియోజకవర్గస్థాయి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. ఏ రాజకీయ నాయకులు ఎన్నికల్లో గెలిచిన తర్వాత నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు. కానీ నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా గెలిచిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి... రాజకీయాల్లో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి.. తన పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఎమ్మెల్యేల సహాయ సహకారాలతో ఇప్పటికే కోవూరు, ఉదయగిరి, కందుకూరు, ఆత్మకూరు నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించగా... ప్రస్తుతం ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సహకారంతో కావలి నియోజకవర్గ ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా జిల్లావ్యాప్తంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించే కార్యక్రమానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమ జరుగుతుండగా.. ఇప్పటికే ఉదయగిరి, ఆత్మకూరు, కావలి, కందుకూరు నియోజకవర్గాల్లో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందించారు. ప్రస్తుతం కావలి నియోజకవర్గంలో దాదాపు 160 మంది దివ్యాంగులకు గుర్తించి వారికి ట్రై సైకిళ్లు అందించనున్నారు. ఇప్పటివరకు ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు, కందుకూరు నియోజకవర్గాల్లో దాదాపు 650 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించారు. కావలి నియోజకవర్గానికి సంబంధించి ట్రై సైకిళ్ల పంపిణీ, ఆత్మీయ సమావేశం ఈ నెల 27న ఆదివారం ఉదయం 10:00 గంటలకు కావలి పట్టణంలోని విశ్వోదయ ఇంజనీరింగ్ కాలేజ్ పక్కన ఉన్న గ్రౌండ్ నందు నిర్వహిస్తున్నారు. సమావేశానికి సంబంధించి ముమ్మర ఏర్పాట్లు జరుగుతుండగా.. షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎండ నుంచి రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఉచిత భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నామని అన్నారు.

జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం

**●మడకశిరలో ఉచిత కుట్టుమిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి**



మడకశిర : రాష్ట్రంలో ప్రతి పేదింటి మహిళ ఆర్థికంగా తన కాళ్ల మీద తాను నిలబడాలనే సంకల్పంతో మహిళా పక్షపాతి అయిన సీఎం నారా చంద్రబాబునాయుడు మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణతో ఉచితంగా కుట్టుమిషన్ అందించే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్. రాజు అన్నారు. ఏప్రిల్ 25, శుక్రవారం నాడు మడకశిర పట్టణంలోని స్త్రీ శక్తి భవనంలో మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళలకు ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు అందిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ తీరుతెన్నుల గురించి ఎం.ఎస్. రాజు అడిగి తెలుసుకున్నారు. 90 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ అనంతరం మహిళలకు స్వయం ఉపాధి పొందేలా కూటమి ప్రభుత్వం ఉచితంగా కుట్టుమిషన్‌ను కూడా అందిస్తుందని ఎం.ఎస్.రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ మడకశిర అబ్బర్వర్ దేవేంద్రప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**●రెవెన్యూ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని ఆదేశం**



రాప్తాడు (చైతన్యరథం): చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని పౌరసరఫరాల శాఖ స్టేజ్-2, ఎంఎల్ఎస్ పాయింట్ (బియ్యం గోదాం)ను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఆమె గోదాం వద్దకు వెళ్లి బియ్యం స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. గత నెలలో డీలర్లకు ఎంత బియ్యం సరఫరా చేశారన్నది రికార్డులు చూశారు. అలాగే బియ్యం బస్తాల తూకాల్ని కూడా పరిశీలించారు. డీలర్లకు ప్రతి నెల బఫర్ అంటూ కోతలు విధిస్తున్నారన్న ఫిర్యాదులపై ఆమె అధికారులనడిగి ఆరా తీశారు. గత వైకాపా ప్రభుత్వంలో చేసిన తప్పిదాలకు ఇప్పటి డీలర్లు, ప్రజలు ఎందుకు ఇబ్బంది పడాలని ప్రశ్నించారు. ఇక నుంచి బఫర్‌తో సంబంధం లేకుండా డీలర్లకు పూర్తి కోటా బియ్యం సరఫరా చేయాలని ఆదేశించారు. అలాగే డీలర్లు కూడా రేషన్ కార్డు దారునికి తూకం తక్కువ లేకుండా బియ్యం అందించాలన్నారు. చాలా మంది పేదలకు రేషన్ బియ్యం ఆకలి తీరుస్తోందని.. ఇలాంటి చోట తూకాలు తక్కువ ఇస్తూ ఇబ్బంది పెట్టవద్దన్నారు. ఇలాంటివి తన దృష్టికి వస్తే కచ్చితంగా డీలర్ షిప్ రద్దు చేసేందుకు కూడా వెనుకాడమని స్పష్టం చేశారు.

**రెవెన్యూ సమస్యలపై ఎమ్మెల్యే సునీత స్పందన**

చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో పాటు తహసీల్దార్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. పలు గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యల్ని చెప్పుకున్నారు. ఇందులో ఎక్కువగా భూసమస్యలు ఉన్నాయి. అలాగే ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం గురించి అర్జీలు ఇచ్చారు. భూసమస్యల్లో ఫ్రీ హోల్డ్, చుక్కల భూములు, అన్నదమ్ముల మధ్య భూ సమస్యలు వంటివి వచ్చాయి. ప్రతి అర్జీదారుడు చెప్పిన సమస్యను ఎమ్మెల్యే సునీత ఓపిగ్గా విన్నారు. కొన్ని సమస్యలకు ఎందుకు పరిష్కారం చూపలేదని రెవెన్యూ అధికారులను ఆరా తీశారు. ఎవరైనా ఒక సమస్య మీద వస్తే.. దాని పై వెంటనే స్పందించాలన్నారు. రెవెన్యూ సమస్యలపై అప్పటికప్పుడు పరిష్కారం చూపకపోతే.. అవి క్రమంగా పెద్దవి అవుతాయన్నారు. అన్నదమ్ముల మధ్య పరిష్కారాలు కుటుంబసభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో చర్చించి పరిష్కరించుకుంటే బాగుంటుందన్నారు. ఇలాంటి వాటిని కోర్టుల వరకు తీసుకెళ్లి సమస్యల్ని పెద్దవి చేసుకోవద్దన్నారు. చుక్కల భూములు, ఫ్రీ హోల్ట్ వంటి వాటిని నిశితంగా పరిశీలించి రెవెన్యూ అధికారులు పరిష్కారం చూపాలన్నారు. త్వరలోనే అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాలతో పాటు ఇళ్లు కూడా మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# ఉగ్రవాదులు దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ...
# పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవి, ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



వినుకొండ (చైతన్యరథం): జమ్మూకాశ్మీర్‌లోని పహాల్గాం దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ శుక్రవారం వినుకొండలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. పట్టణ ప్రధాన వీధుల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించి స్థానిక శివయ్య స్తూపం వద్దకు చేరుకొని మానవహారం ఏర్పడి నిరసన తెలిపారు. ఈ దాడిలో 28 మంది పర్యాటకులు మరణించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఉగ్రవాదుల చర్యలను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. శాంతియుత పర్యాటకులపై జరిగిన ఈ దాడిని అందరూ ముక్తకంఠంతో ఖండించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున్ రావు, జనసేన నాయకులు నాగశ్రీను రాయల్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో ప్రజా సమస్యల ప్రజావేదిక

నరసరావుపేట (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజావేదిక కార్యక్రమన్ని ఎమ్మెల్యే చదలవాడ అరవింబాబు నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజల దగ్గర వినతి పత్రాలను అందుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబుబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజా వేదిక నిర్వహిస్తున్నామని అన్ని నియోజకవర్గ ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలను తెలుసుకుంటా కొరకు ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రజా వేదిక నిర్వహిస్తున్నారని ప్రజా సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు వినతి పత్రాలను పంపిస్తున్నామని అధికారులకు ప్రజలు ఇచ్చినా వినతులను పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

# బిటిపికి పూర్వ వైభవం తెస్తాం...
# రైతు జీవితాల్లో వెలుగులు నింపుతాం

**●బిటిపి రైతులకు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు భరోసా**



రాయదుర్గం (చైతన్యరథం) భైరవానితిప్ప ప్రాజెక్టుకు క్రిష్ణ జలాలతో పూర్వ వైభవం తీసుకొస్తామని రైతాంగానికి ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. బిటిపి కింద ప్రస్తుత సీజన్లో సాగైన పంట పొలాలను శుక్రవారం ఆయన సందర్శించారు. చేతికొచ్చిన వరి పంటను పరిశీలించి దిగుబడిపై సంబంధిత రైతులతో ముచ్చటించారు. ఏకరాపై 45 -50 బస్తాల ధాన్యం రావచ్చని రైతులు వివరించారు. ఈసారి చివరి ఆయకట్టు వరకు నీటిని తీసుకెళ్లడం జరిగిందని, సాగుదారులు ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే కాలవ వెల్లడించారు. 1960-70 ప్రాంతంలో ఏటా బిటిపి కింద దాదాపు 16వేల ఏకరాలకుపైగా సాగైయ్యేదన్నారు. ఆ తరువాత వర్షాభావ పరిస్థితులు, ఇతరత్రా కారణాలతో ప్రాజెక్టులో నీటి లభ్యత తగ్గుతూ వచ్చిందన్నారు. క్రమంగా సాగు విస్తీర్ణం ఏటా కుచించుకుపోతొందన్నారు. గత 15 ఎల్లా నుండి పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు. సాగు నీరందక బీడు భూములు దర్శన మిస్తున్నాయన్నారు. పంటల్లేక రైతులు, వ్యవసాయ కూలీలు వలస వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. బిటిపి పరివాహక ప్రాంతం నుండి నీటి లభ్యత తగ్గిపోతున్న విషయాన్ని 2014-19 మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు దృషికి తీసుకెళ్లామన్నారు. హంద్రీనీవా నుండి క్రిష్ణ జలాల తరలింపు ద్వారా సమస్యకు పరిష్కారించాలని కోరామన్నారు. రైతు సమస్యలను ఆయన విశాల హృదయంతో ఆలోచించి జీడిపల్లి నుండి క్రిష్ణ జలాల తరలింపుకు ఆమోదముద్ర వేశారన్నారు. 2018లో రూ.968 కోట్ల వ్యయంతో బడ్జెట్ ఆమోదింపజేసుకుని పనులు ప్రారంభించామన్నారు. గత టిడిపి పాలనలోనే 25% నుండి 30% వరకు పనులు పూర్తి చేయగా ఆ తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ బూటకపు హామీలతో ఐదేళ్లు తట్టెడు మట్టి కూడా ఎత్తికుండా కాలయాపన చేశారన్నారు. తాజాగా చంద్రబాబు న్యాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్ళీ పనులు ప్రారంభించడం జరుగుతోందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలో 114 చెరువులకు, రాయదుర్గం నియోజకవర్గంలో బిటిపికి నీరందించే ఈ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారన్నారు. చంద్రబాబు నెమకల్లు పర్యటనలో ఈ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. తనతో పాటు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పలుమార్లు ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రికి విన్నవించామన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లోపు మిగిలిన పనులు పూర్తిచేసి బిటిపికి క్రిష్ణ జలాలు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. రైతులు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని ఆచరణలో నిజం చేస్తామని భరోసా ఇచ్చారు.

## ప్రజా సమస్యల కోసం పరిష్కార వేదిక : మాధవిరెడ్డి



కడప (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. శుక్రవారం కడపలో ప్రభుత్వ విప్ రెడ్డెప్పగారి మాధవి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి, ప్రజల సమస్యల విషయంలో అర్జీలు స్వీకరించారు. అత్యవసరం ఉన్న సమస్యలకు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సిఫార్సు లేఖలు రాశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యలకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

## నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన పుత్తా చైతన్యరెడ్డి




కమలాపురం (చైతన్యరథం): నగర పంచాయతీ పరిధి పకీరు వీధిలో ఎన్టీఆర్ సుజల పథకం ద్వారా శుద్ధి చేసిన నీటిని ప్రజలకు సరఫరా చేసేందుకు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా ఆ ప్రాంతంలో ఉన్న పేదలకు ఉచితంగా 50 నీటి క్యాన్లను పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ... ఈ వేసవి కాలం అంతా ఈ క్యాన్‌ల ద్వారా నీటిని కూడా ఉచితంగా అందించాలని అక్కడ నిర్వాహకులను కోరారు. అన్ని దానాల కన్నా జలదానం గొప్పదని ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక నాయకులు రెడ్డి కరీం, తాజుద్దీన్, జియా, ఈనూస్ తదితరులు పాల్గొన్నారు.

# పాక్ జాతీయులను గుర్తించి వెనక్కి పంపండి

## - రాష్ట్రాలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశం

న్యూఢిల్లీ: ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాకిస్థాన్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని అన్ని రాష్ట్రాలను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశించారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు.

గతంలో భారత్ అమలు చేసిన సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశం కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న పాక్ జాతీయులు ఈ నెల 27లోగా దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. మెడికల్ వీసాలు పొందిన వారికి మాత్రం ఈ నెల 29వ తేదీ వరకు అవకాశం ఉంది. ఇక పాక్ నుంచి కొత్త దరఖాస్తుదారులకు వీసా సర్వీసులను తక్షణమే నిలిపివేశామని విదేశాంగ శాఖ పేర్కొంది. దీంతోపాటు పాక్ లో ఉన్న భారత జాతీయులు తిరిగి వచ్చేయాలని అడ్వైజరీ జారీ చేసింది. అదే సమయంలో ఇక్కడ పాక్ జాతీయులు గడువు ముగిసేలోపు దేశం విడిచి వెళ్లిపోవాలని హెచ్చరించింది.

కాగా హైదరాబాద్‌లో 200 మందికి పైగా పాకిస్థానీయులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో హైఅలర్ట్ ప్రకటించి, వారిని వెనక్కి పంపేందుకు చర్యలు చేపట్టారు. సాధారణంగా విదేశీయులు శంషాబాద్‌లోని ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఎఫ్‌ఆర్‌ఆర్‌ఓ)లో నమోదు చేసుకోవాల్సి ఉండగా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జాతీయులు మాత్రం నగర పోలీసు కమిషనరేట్ పరిధిలోని పాతబస్తీ పురానీ హవేలీలో ఉన్న ప్రత్యేక విభాగంలో రిజిస్టర్ చేసుకోవాలి. ఈ విభాగం వద్ద లభించిన సమాచారం ప్రకారం, ప్రస్తుతం నగరంలో మొత్తం 208 మంది పాకిస్థానీ పౌరులు అధికారికంగా నమోదై ఉన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి ఉదంతం తర్వాత దేశంలో నివసిస్తున్న పాకిస్థానీ పౌరుల వీసాలను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. నిర్దేశిత గడువులోగా పాకిస్థానీయులందరూ దేశం విడిచి వెళ్లాలని కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో, హైదరాబాద్ నగర పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది.

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది అమాయకుల ప్రాణాలు తీయడంతో భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో పాక్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ నిర్ణయించింది. దీంతో సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు.. పాక్ జాతీయులు భారత్‌ను వీడాలని నిర్ణయం తీసుకుంది.



## నీట్ పేపర్ లీక్ కుంభకోణం..

### ప్రధాన నిందితుడు అరెస్ట్

పాట్నా: గత ఏడాది సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ కేసులో ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్- యూజీ ప్రవేశపరీక్ష (2024) లో ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడైన సంజీవ్ ముఖియాను ఆర్థిక నేర విభాగం (ఈవోయూ) బృందం అరెస్టు చేసింది. గురువారం రాత్రి అతడిని పాట్నాలో అరెస్టు చేశామని ఈవోయూ అధికారి నయ్యర్ హుస్సేన్ ఖాన్ వెల్లడించారు.

నీట్ పేపర్ లీకేజీ కేసులో ప్రధాన కుట్రదారుగా సంజీవ్ ముఖియా పేరు వినిపించింది. ఈ వివాదం నేపథ్యంలో అతడు పరారయినట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల బీహార్ ప్రభుత్వం సంజీవ్‌పై రూ.3లక్షల నజరానా ప్రకటించింది. ఈ క్రమంలోనే అతడు పాట్నాలోని ఒక అపార్టుమెంట్ లో ఉన్నట్లు సమాచారం అందడంతో అధికారులు అతడిని అరెస్టు చేశారు. ముఖియా అరెస్టుతో పేపర్ లీకు కారుకులైన మరింతమంది వ్యక్తుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

బీహార్ లోని నలందా జిల్లా నాగర్ సోనా ప్రాంతానికి చెందిన సంజీవ్ తొలుత సాబూర్ అగ్రికల్చర్ కాలేజీలో పని చేసేవాడు. అక్కడ పేపర్ లీక్ చేసినట్లు ఆరోపణలు రావడంతో 2016లో అతడిపై వేటువేశారు.ఆ కేసులో కొన్నాళ్ల పాటు జైలు శిక్ష కూడా అనుభవించాడు. అనంతరం నలందా కాలేజీ నూర్‌సరయ్ బ్రాంచ్‌లో టెక్నికల్ అసిస్టెంట్గా చేరాడు. నీటి ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై మధ్యవర్తులు, విద్యార్థులు సహా 14మందిని బీహార్ పోలీసులు అరెస్టుచేసి విచారించగా..సంజీవ్ ముఖియా పేరు ప్రధానంగా బయటకొచ్చింది. కాగా.. సంజీవ్ కుమారుడు శివకుమార్‌కూ ఈ వ్యవహారంలో హస్తం ఉన్నట్లు తేలింది. బీహార్ ఉపాధ్యాయ నియామక పరీక్ష పేపర్ లీక్ కేసులో అరెస్టయి ప్రస్తుతం జైల్లో ఉన్నాడు. వీరిద్దరూ 'ముఖియా సాల్వర్ గ్యాంగ్' పేరుతో ఓ ముఠాను ఏర్పాటుచేసినట్లు తెలిసింది.

# భద్రతా దళాలకు పేలుడు పదార్థాలతో ట్రాప్

- పహల్గాం ఉగ్రవాదుల రివర్స్ స్కెచ్
- తృటిలో తప్పించుకున్న బలగాలు

శ్రీనగర్: భద్రతా దళాలు తనను వెతుక్కుంటూ ఇంటికి వస్తారని అంచనా వేసిన పహల్గాం దాడి ఉగ్రవాది ఆసిఫ్ ఫౌజీ.. వారికి పేలుడు పదార్థాలతో వల వేశాడు. అయితే త్రుటిలో ఆ ప్రమాదం నుంచి భద్రతా సిబ్బంది తప్పించుకోగలిగారు. మరో ఉగ్రవాది ఇంట్లోనూ ఆదే విధంగా జరగడం గమనార్హం. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు జమ్మూకశ్మీర్‌లో భారత సైన్యం సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తోంది. బిజ్‌బెహరా, త్రాల్ ప్రాంతాల్లో సైనికులు శుక్రవారం కూంబింగ్ నిర్వహించారు. పహల్గాం నరమేధంలో పాలుపంచుకున్నట్లు అనుమానిస్తున్న ఉగ్రవాదుల జాడను కనుగొనేందుకు ఈ సోదాలు చేపట్టారు. కానీ, ఈ విషయం తమకు ముందే తెలుసన్నట్లుగా ఆర్మీకి టెర్రరిస్టులు రివర్స్ స్కెచ్ వేశారు. వారి ఇళ్లను వెతుక్కుంటూ వెళ్లిన సైనికులను బాంబుల ఉచ్చులో దింపేందుకు ఏర్పాట్లు చేశారు.

దక్షిణ కశ్మీర్లోని త్రాల్‌కు చెందిన ఆసిఫ్ ఫౌజీ అలియాస్ ఆసిఫ్ షేక్, ఆదిల్ థోకర్ అలియాస్ ఆదిల్ గురి అనే ఇద్దరు ఉగ్రవాదుల ఇళ్లల్లో సోదాలు జరపడానికి జమ్మూకశ్మీర్ పోలీసులు వెళ్లారు. తనిఖీలు చేస్తున్న



సమయంలో ఉగ్రవాదుల నివాసాల్లో అమర్చిన పేలుడు పదార్థాలు యాక్టివేట్ అయినట్లు గుర్తించారు. దీంతో వారు క్షణాల్లో స్పందించి వెంటనే బయటకు రాగా.. కాసేపటికే భారీగా పేలుళ్లు సంభవించాయి. గాలింపు చర్యలకు వచ్చిన సమయంలో భద్రతా దళాలను అంతమొందించాలనే ఉద్దేశంతోనే ఉగ్రవాదులు ముందుగానే తమ ఇళ్లల్లో పేలుడు పదార్థాలు అమర్చి.. ఈ నివాసాల సమాచారం భద్రతా దళాలకు అందేలా ప్లాన్ చేసి ఉంటారని ఓ పోలీసు అధికారి మీడియా వద్ద అనుమానం వ్యక్తం చేశారు.

పహల్గాంలోని బైసరన్ లోయ మారణకాండకు వీరే సూత్రధారులని నిఘా వర్గాలు చెబుతున్నాయి. లష్కరే తోయిబా స్థానిక కమాండర్‌గా ఆసిఫ్ షేక్ పనిచేస్తుండగా.. లష్కరే తోయిబాకే చెందిన ఆదిల్ థోకర్ 2018లో చట్టబద్ధంగా పాకిస్తాన్‌కు వెళ్లి ఉగ్రవాద శిక్షణ పొందాడు. గతేడాదే స్వగ్రామా నికి తిరిగి వచ్చి దేశ వ్యతిరేక కార్య కలాపాలలో పాల్గొంటు న్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. చాలాకాలం నుంచే ఆదిల్ నిఘా సంస్థల రాడార్‌లో ఉన్నాడని అధికారులు చెబుతున్నారు. జమ్మూకశ్మీర్లోని పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు టెర్రరిస్టుల ఊహాచిత్రాలను దర్యాప్తు బృందాలు విడుదల చేశాయి. వీరిని ఆసిఫ్ ఫౌజి, సులేమాన్ షా, అబు తాలాగా గుర్తించారు. ఆదిల్ థోకర్ అనే మరో ఉగ్రవాదికి కూడా వీరితో సంబంధం ఉందని తెలిపింది. వీరందరూ జమ్మూకశ్మీర్ కేంద్రంగా పనిచేసే 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ లో సభ్యులు,.ఉగ్రదాడి నుంచి బయటపడిన ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వివరాల ప్రకారం ఈ ఊహా చిత్రాలను గీశారు. టెర్రరిస్టులు పురుషులను వేరు చేసి వారి గుర్తింపులను పరిశీలిస్తున్న సమయంలో బాధితులు వారి ముఖాలను చూశారు. ఈ ఫొటోల ఆధారంగా వీరి కోసం భద్రతా సిబ్బంది వేట మొదలుపెట్టారు.

# ఉగ్రవాదంపై యుద్ధంలో ప్రభుత్వానికి పూర్తి మద్దతు: రాహుల్ గాంధీ

శ్రీనగర్: భారతీయులందరూ ఐక్యంగా ఉండటం అవసరమని.. తద్వారా ఉగ్ర చర్యలను, వారి లక్ష్యాలను దీటుగా ఎదుర్కోవచ్చని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని



విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని, దీనిపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా తాము మద్దతిస్తామని స్పష్టం చేశారు. శ్రీనగర్ లో శుక్రవారం పర్యటించిన రాహుల్.. లెఫ్టినెంట్ గవర్నర్, సీఎంతో భేటీ కావడంతోపాటు ఉగ్రదాడి బాధితులను కలిసి భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. పహల్గాం ఉగ్రదాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను రాహుల్ పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని విభజించడం, సోదరుల మధ్య తగాదాలు సృష్టించడమే ఉగ్రవాదుల లక్ష్యమని విమర్శించారు.

ఈ ఉగ్రచర్యను జమ్మూ కశ్మీర్ మొత్తం ఖండించింది. వీరికి యావద్దేశం పూర్తి మద్దతుగా నిలిచింది. భారతీయులంతా ఐక్యంగా ఉండటం ఎంతో ముఖ్యం. అప్పుడే ఉగ్ర చర్యలను, వారి ప్రయత్నాలను దీటుగా ఎదుర్కోగలం. కశ్మీర్ తోపాటు దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారిపై కొందరు దాడులు చేయడం అత్యంత బాధాకరం. మనందరం ఐక్యంగా ఉండి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలి. లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రితోనూ భేటీ అయ్యా. ఏం జరిగిందో వారు వివరించారు. మా పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని వారిద్దరికీ హామీ ఇచ్చా.. అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# మరోసారి మాస్కోకు విట్కాఫ్



ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే అంశంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ మాస్కోకు వెళ్లారు. ఈ విషయాన్ని ఇంటర్‌ఫాక్స్ న్యూస్ ఏజెన్సీ ధ్రువీకరించింది. ఈ పర్యటనలో భాగంగా ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యే అవకాశముంది. దీనిని ఇప్పటి వరకు క్రెమ్లిన్ వర్గాలు ధ్రువీకరించలేదు. మరోవైపు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ స్పందిస్తూ.. యుద్ధానికి ముగింపు పలికేలా అమెరికాతో ఒప్పందం చేసుకోవడానికి మాస్కో సిద్ధంగా ఉందని ప్రకటించారు. కొన్ని అంశాలు పరిష్కారం కావాల్సి ఉందన్నారు. అమెరికా అధ్యక్షుడు సరైన మార్గంలో ఆలోచించడం వల్లే ప్రస్తుతం సవ్య దిశలో ప్రయాణిస్తున్నామన్నారు. యుద్ధానికి పరిష్కారం కోసం ఇప్పటికే విట్కాఫ్ మూడుసార్లు మాస్కోను సందర్శించారు. ఫిబ్రవరి 11, మార్చి 13, ఏప్రిల్ 11న ఆయన పుతిన్‌తో మాట్లాడారు. ఈ చర్చల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో పురోగతి కనిపిస్తోందని నిన్న ట్రంప్ వ్యాఖ్యానించడం తెలిసిందే.

**మాస్కోలో కారుబాంబు పేలుడు.. జనరల్ మృతి**

సైన్యంలో అత్యంత కీలకమైన పదవిలో ఉన్న ఓ జనరల్ కారు బాంబు పేలుడులో ప్రాణాలు కోల్పోయారు. రష్యా ఆర్మీ ఆపరేషన్స్ డైరెక్టరేట్‌లో డిప్యూటీ చీఫ్‌గా పనిచేస్తున్న యారొస్లోవ్ మొస్కాలిక్‌గా ఆయన్ను గుర్తించారు. కారుపక్కనే ఉంచిన ఓ గ్యాస్ సిలిండర్లో బాంబును పెట్టి దానిని రిమోట్ సాయంతో పేల్చేసినట్టు గుర్తించారు. కానీ, ఈ దాడికి కారణం ఎవరో కచ్చితంగా తెలియరాలేదు. రష్యా సైన్యం నిర్వహించే ప్రధాన ఆపరేషన్ల విషయంలో డైరెక్టరేట్ చీఫ్‌కు యారొస్లోవ్ సహాయకారిగా ఉంటారు. ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధంలో కూడా ఆయనది చాలా కీలకపాత్ర.

# అమెరికా కోసమే చెత్తపనులు చేశాం

- బండారం బయటపెట్టుకున్న పాక్ రక్షణమంత్రి
- ఉగ్రవాదులకు శిక్షణను అంగీకరించిన పాక్

తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్‌కు గట్టి షాక్ తగిలింది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది నీచబుద్ధిని బహిర్గతం చేశాయి. అయితే, అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ 'స్కై న్యూస్' మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా "ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతువంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది?



దీనిపై మీ స్పందన ఏంటి?" అని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. "అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాలపాటు మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేది" అని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు.

**నియంత్రణ రేఖకు పాక్ సైనికులు..**

మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్టు తెలుస్తోంది.. అఫ్గానిస్థాన్ సరిహద్దులతో పాటు బలోచిస్థాన్‌లో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖ వద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అటు జవాన్ల సెలవులను కూడా పాక్ మిలిటరీ రద్దు చేసినట్లు సమాచారం. కొత్త సెలవులను ఆమోదించొద్దని కార్ప్స్ కమాండర్లను ఆదేశించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26మంది ప్రాణాలు కోల్పోయారు. దాడి వెనక "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" హస్తం ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది.

# చివరి చూపుకోసం...!

- లక్షలాదిగా లైన్లలో నిలబడిన అభిమానులు
- ప్రపంచం ఆనందభరిత ప్రదేశం కావాలి
- పోప్ సందేశాన్ని చివరిసారిగా గుర్తుచేస్తున్న వైనం

ప్రజా సందర్శన కోసం సెయింట్ పీటర్స్ బసిలికా చర్చిలో ఉంచిన పోప్ ఫ్రాన్సిస్ పార్థివ దేహానికి నివాళులర్పించడానికి ప్రపంచం నలుమూలల నుంచి లక్షలాదిగా తరలి వస్తున్నారు. అనుకున్నదానికంటే ఎక్కువ మంది భక్తులు, అభిమానులు దర్శనం కోసం బారులు తీరుతుండటంతో సెయింట్ బసిలికా చర్చిని రాత్రంతా తెరచే ఉంచారు. గురువారం ఉదయం ఒక గంట మాత్రమే చర్చిని పరిశుభ్రం చేయడం కోసం మూసి ఉంచినట్టు వాటికన్ వర్గాలు తెలిపాయి. గత సోమవారం స్ట్రోక్ కారణంగా మరణించిన 88 ఏళ్ల పోప్ ఫ్రాన్సిస్ చివరి చూపు కోసం గంటల తరబడి మౌనంగా క్యూలో నిలబడ్డ భక్తులు తమకు ఆయనపై ఉన్న ప్రేమాభిమానాలను చాటుతున్నారు. వాటికన్ నగరంలోని కన్సిలియాజోన్ నుంచి సెయింట్ పీటర్స్ స్క్వేర్ మీదుగా బసిలికాకు చేరడానికి అనేక గంటలు పట్టినా ఖాతరు చేయకుండా నెమ్మదిగా ముందుకు సాగుతున్నారు. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకూ లైన్‌లోనే నిలుచున్న ఎమిలియానో ఫెర్నాండెజ్ "ఇక్కడ ఎంతకాలం వేచి ఉన్నానన్నది సమస్యే కాదు. ఎందుకంటే ఆయనపట్ల నా అభిమానాన్ని చూపడానికి ఇదే చివరి అవకాశం" అన్నారు.

**ప్రపంచం ఆనందభరిత ప్రదేశం కావాలన్నదే పోప్ సందేశం**

సాదాసీదా శవపేటికలో ఉంచిన పోప్ ఫ్రాన్సిస్ దేహాన్ని ప్రజా దర్శనం కోసం బుధవారం సెయింట్ పీటర్స్‌బసిలికా చర్చికి తీసుకొచ్చారు. ఆయన అంత్యక్రియలు శనివారం జరగనున్నాయి. "12 సంవత్సరాల పాటు పోప్ పీఠంపై ఉన్న ఫ్రాన్సిస్ పేదలపట్ల అవ్యాజమైన ప్రేమ కురిపించడంతోపాటు అన్ని వర్గాలనూ కలుపుకొని వెళ్లేలా పనిచేశారు. ఆ కారణంగా ఆయన ఛాందసవర్గాల నుంచి విమర్శలకు గురయ్యారు కూడా. ప్రపంచాన్ని ఆనందభరిత ప్రదేశంగా మార్చాలన్నదే ఆయన సందేశం" అని సుదీర్ఘ మైన లైన్లో ఫ్రాన్సిస్‌ను చివరిసారిగా చూసేందుకు గంటలుగా నిలబడి వున్న మెక్సికన్ పౌరుడు రికార్డో ఒయోదా వ్యాఖ్యానించారు.




# సంయమనం పాటించండి

**భారత్-పాక్‌కు ఐరాస సూచన**



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి ఘటనను భారత్ సహా ప్రపంచం తీవ్రంగా ఖండిస్తోంది. ఈ ఆందోళనకర పరిస్థితిని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ నిశితంగా పరిశీలిస్తున్నారని ఐరాస అధికార ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ పేర్కొన్నారు. ఉగ్రదాడిని యూఎన్ తీవ్రంగా ఖండిస్తోందన్న ఆయన.. ప్రస్తుతం ఇరుదేశాలు సంయమనం పాటించాలని సూచించారు. గురువారం విలేకరుల సమావేశంలో స్టీఫెన్ మాట్లాడుతూ.. 'జమ్మూకశ్మీర్లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఐరాస తీవ్రంగా ఖండిస్తోంది. పౌరులపై దాడి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. గుటెర్రస్ ఈ ఆందోళనకర పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారు. భారత్-పాక్ దేశాలు సంయమనం పాటించాలని కోరుతున్నాం. ఇరుదేశాల మధ్య ఏదైనా సమస్య ఉంటే శాంతియుత చర్చలతో వాటిని పరిష్కరించుకుంటారని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. ఇక, ఉగ్రదాడికి స్పందనగా సింధూ నదీ జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీనిపై విలేకరులు ప్రశ్నించగా.. ఈ ఉద్రిక్తతలవేళ నిబంధనలపై ఇరుదేశాలు సంయమనం పాటించి, పరిస్థితులు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాయని ఆశిస్తున్నామన్నారు.

మంగళవారం పహల్గాంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పురుషులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. ఈ దాడుల్లో 26మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మరికొందరు ప్రాణాలతో తప్పించుకున్నారు. ఇది సీమాంతర కుట్రే అని, సూత్రధారులను దోషులుగా నిలబెడతామని భారత్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

# టారిఫ్‌పై చర్చలు లేవు

**అమెరికా అధ్యక్షుడి మాటలు ఉత్తుత్తివే: చైనా**

చైనా ఉత్పత్తులపై అమెరికా 145 శాతం టారిఫ్‌లు ప్రకటించడంతో ఇరుదేశాల మధ్య వాణిజ్యయుద్ధం తారస్థాయికి చేరింది. ఈ సుంకాలు తగ్గించడానికి చైనాతో చర్చలు సజావుగానే జరుగుతున్నాయని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఆయన మాటలను తాజాగా బీజింగ్ ఖండించింది. అగ్రరాజ్యంతో తాము ఎలాంటి వాణిజ్య చర్చలు జరపడం లేదని స్పష్టంచేసింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి గువో జియాకున్ మాట్లాడుతూ.. 'చైనా-అమెరికాల మధ్య వాణిజ్య చర్చలకు సంబంధించిన సంప్రదింపులేవీ జరగడం లేదు. మామధ్య ఎలాంటి చర్చలు లేవు. వాణిజ్య ఒప్పందం చేసుకోలేదు' అని పేర్కొన్నారు. ఈసందర్భంగా సుంకాలపై చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అయితే, ఆ చర్చలు పరస్పర గౌరవం, సమానత్వంతో ముడిపడి ఉంటాయన్నారు. చైనాపై విధించిన సుంకాలపై ఇటీవల ట్రంప్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశం నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై సుంకాలు గణనీయంగా తగ్గుతాయని.. కానీ, సున్నాకు మాత్రం రావన్నారు. భవిష్యత్తులో జరిగే చర్చల్లో బీజింగ్‌తో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించడానికి ప్రయత్నిస్తానన్నారు. ప్రస్తుతం తాము చైనాతో జరుపుతున్న వాణిజ్య చర్చలు సజావుగానే జరుగుతున్నాయని, ఎందుకంటే ప్రతి దేశం అమెరికా మార్కెట్లో ఉండాలని కోరుకుంటుందన్నారు. ఆ దేశంతో తాము ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఎదురుచూస్తున్నామన్నారు. ఈ మాటలపైనే చైనా తాజాగా స్పందించింది.



కాగా.. ప్రపంచ దేశాలపై సుంకాల విధింపులో భాగంగా వాణిజ్య దేశాలతోపాటు ట్రంప్ చైనాపైనా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ దేశంపై 145 శాతం సుంకం అమలులో ఉంది. దీనికి ప్రతిగా అగ్రరాజ్యంపై బీజింగ్ 125 శాతం టారిఫ్‌లను ప్రకటించింది. దీంతో ఇరుదేశాల మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతోంది.

# కీలకమ్యాచ్‌లో నెగ్గిన ఎస్‌ఆర్‌హెచ్

- చెపాక్‌లో చెన్నైకి వరుసగా నాలుగో ఓటమి
- మరోసారి విఫలమైన సీఎస్‌కే బ్యాటర్లు, 154 పరుగులకు ఆలౌట్
- 5 వికెట్లతో గెలిచిన హైదరాబాద్
- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హర్షల్ పటేల్



చెన్నై: ఐపీఎల్ 18లో భాగంగా కీలక మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించింది. చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఎస్‌ఆర్‌హెచ్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. ఈ సీజన్‌లో చెపాక్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో చెన్నైకి ఇది వరుసగా నాలుగో ఓటమి కావటం గమనార్హం. ఈ ఓటమితో చెన్నై ప్లే ఆఫ్ అవకాశాలు మూసుకుపోయినట్లే. ఆడిన 9 మ్యాచ్‌ల్లో ఏడింట పరాజయం పాలై పాయంట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది. మరోపక్క ఈ మ్యాచ్‌లో విజయంతో ఎస్‌ఆర్‌హెచ్ ప్లే ఆఫ్ చేరేందుకు సాంకేతికంగా చూసుకుంటే అవకాశం ఉన్నట్లే. 9 మ్యాచ్‌ల్లో మూడు గెలిచిన ఆ జట్టు 6 పాయింట్లతో చివరి నుండి మూడో స్థానంలో ఉంది. మిగిలిన అన్ని మ్యాచ్‌లు తప్పనిసరిగా గెలిచి, ఇతర సమీకరణాలు కలిసొస్తే ఆ జట్టు ప్లే ఆఫ్ చేరే అవకాశం ఉంది.

తొలుత హైదరాబాద్ బౌలర్లు విజృంభించడంతో సీఎస్కే 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులో డేవాల్డ్ బ్రేవిస్ (42) టాప్ స్కోరర్. అనంతరం బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇషాన్ కిషన్ (44) రాణించాడు. కమిందు మెండిస్ కీలక సమయంలో 32 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. చైన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ 2, ఖలీల్ అహ్మద్, అనుల్ కంబోజ్, రవీంద్ర జడేజా ఒక్కో వికెట్ తీశారు.

### చెలరేగిన హైదరాబాద్ బౌలర్లు..

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్కేకు ఇన్నింగ్స్ తొలి బంతికే షాక్ తగిలింది. షమీ బౌలింగ్లో షేక్ రషీద్ ఎదుర్కొన్న మొదటి బంతికే అభిషేక్ శర్మకు క్యాచ్ ఇచ్చి డకౌట్‌గా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ ఆయుష్ మాత్రే (30: 19 బంతుల్లో 6 ఫోర్లు) దూకుడుగా ఆడాడు. ఎడా పెడా ఫోర్లు బాదాడు. నాలుగో ఓవర్లలో హర్షల్ పటేల్ బౌలింగ్లో సామ్ కరన్ (9) అనికేత్ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. స్వల్ప తేడాతో ఆయుష్ మాత్రేను కమిన్స్ ఔట్ చేశాడు. దీంతో 47 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి. చెన్నై కష్టాల్లో పడింది. ఈ క్రమంలో జడేజా (21)తో కలిసి బ్రెవిస్ ఇన్నింగ్సును ముందుకు నడిపించాడు. 74 పరుగుల వద్ద జడేజా ఔటైనప్పటికీ బ్రెవిస్ సిక్స్‌లతో ఇన్నింగ్సుకు ఊపుతెచ్చాడు.. అయితే హర్షల్ పటేల్ బౌలింగ్లో కమిందు మెండిస్ పట్టిన అద్భుత క్యాచ్ తో బ్రెవిస్ వెనుదిరిగాడు. దీంతో సీఎస్కే 114 పరుగుల వద్ద ఐదో వికెట్ కోల్పోయింది. అనంతరం హైదరాబాద్ బౌలర్లు క్రమంగా వికెట్లు తీశారు. దీంతో 19.5 ఓవర్లలో చెన్నై ఆలౌట్ అయింది. దీపక్ హుడా (22), శివమ్ దూబె (12), ధోనీ (6) భారీ స్కోర్ చేయలేకపోయారు. నాలుగు ఓవర్లలో 28 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీసిన హర్షల్ పటేల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

### అజిత్, శివకార్తికేయన్ సందడి

మ్యాచ్‌కు హాజరైన తమిళ హీరోలు అజిత్, శివ కార్తికేయన్ స్టేడియంలో సందడి చేశారు. సంబంధిత ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి. చైన్నై సూపర్‌కింగ్స్ జట్టు సారథి దోనికి అజిత్ అభిమాని అనే సంగతి తెలిసిందే. దీన్ని ఉద్దేశిస్తూ.. ఒకే స్టేడియంలో ఇద్దరు 'తలా'లు" అని పలువురు అభిమానులు కామెంట్స్ పెట్టారు. హీరోయిన్ శ్రుతిహాసన్ కూడా మ్యాచ్ వీక్షించారు.



# ఐపీఎల్‌లో అదరగొడుతున్న విరాట్, రోహిత్

## - టీ 20లకు రిటైర్‌మెంట్‌తో తొందరపడ్డారంటున్న అభిమానులు



ఈ ఏడాది ఐపీఎల్‌లో భారత స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ చెలరేగుతున్న తీరు చూస్తుంటే ఈ ద్వయం టీ 20లకు గుడ్ బై చెప్పి తప్పు చేశారేమో అనే భావన క్రికెట్ అభిమానుల్లో కనిపిస్తోంది. గతేడాది టీ20 ప్రపంచ కప్‌ను టీమ్ ఇండియా కైవసం చేసుకుంది. టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్ రోహిత్ శర్మ. ఇక ఫైనల్లో కీలక ఇన్నింగ్స్ ఆడిన ఆటగాడు విరాట్ కోహ్లి. అనూహ్యంగా వీరిద్దరూ ఆ వెంటనే పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికేశారు. ఇప్పుడు ఐపీఎల్లో వారి ఆటతీరు చూశాక.. కాస్త తొందరపడ్డారేమో అని అభిమానులు అనుకుంటున్నారు.

నిలకడైన బ్యాటింగ్‌తో ఐపీఎల్ 2025 సీజన్లో ఆరెంజ్ క్యాప్ రేసులోకి విరాట్ కోహ్లి దూసుకొచ్చాడు. ప్రస్తుతం 392 పరుగులతో రెండో స్థానంలో నిలిచాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తొమ్మిది మ్యాచుల్లో 65.33 సగటుతో పరుగులు చేయడం గమనార్హం. గత టీ20 ప్రపంచ కప్ ఫైనల్లో కోహ్లి 76 పరుగులు చేశాడు. ఆ తర్వాత ఆడిన ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ తరపున రెండో టాప్ స్కోరర్. అది వన్డే ఫార్మాట్ కాబట్టి కుదురుకోవడానికి కాస్త సమయం తీసుకోవచ్చు. కానీ, తీవ్ర పోటీ ఉండే ఐపీఎల్‌లో తొలి బంతి నుంచే బాదుడు మొదలు పెట్టాలి. అయితే ఈ విషయంలో కోహ్లి కొన్నిసార్లు యాంకర్ పాత్ర పోషిస్తూ, అవసరమైనప్పుడు దూకుడుగా ఆడుతూ బెంగళూరు జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నాడు. తాజాగా రాజస్థాన్‌పైనా కీలకమైన ఇన్నింగ్స్‌తో కోహ్లి అదరగొట్టాడు. ఈ సారి తన జట్టు రాయల్ చాలెంజర్స్ బెంగళూరును ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలపాలనే ఏకైక లక్ష్యంతో కోహ్లి ఆడుతున్నట్లు కనిపిస్తోందని మాజీలు అభిప్రాయపడుతున్నారు. ప్రతి మ్యాచ్‌లోనూ అతడిలో విజయం సాధించాలనే కసి కనిపిస్తోంది.

### భిన్నంగా రోహిత్

రోహిత్ శర్మ ఆటతీరు కోహ్లికి పూర్తి బిన్నం. ఇద్దరూ ఓపెనర్లుగా వస్తున్నారు. కానీ మొదటి బంతినుంచే దూకుడుగా ఆడటం రోహిత్ నైజం. ప్రతి బంతిని స్టాండ్స్‌లోకి పంపిద్దామని చూస్తుంటాడు. కోహ్లి మాత్రం ఆచితూచి ఆడతాడు. రోహిత్‌లా మెదటి బంతి నుంచే అటాకింగ్ గేమ్ ఆడడు. రోహిత్ ఆటతీరు కొన్నిసార్లు జట్టుకు మంచి చేసినా.. త్వరగా ఔటవడవ వల్ల వ్యక్తిగతంగా ఎలాంటి రికార్డులు అందుకోలేకపోతుంటాడు. ఈసారి ఐపీఎల్లో తొలి ఆరు మ్యాచుల్లో రోహిత్ చేసిన పరుగులు 82 మాత్రమే. ఇందులో ముంబయి గెలిచినవి మూడు. ఎప్పుడైతే రోహిత్ వరుసగా రెండు హాఫ్ సెంచరీలు చేశాడో.. అక్కడ్నుంచి ముంబయి ప్లేఆఫ్స్ రేసులో ముందుకొచ్చింది. గత రెండు మ్యాచుల్లోనూ ఆ జట్టు విజయం సాధించింది. రోహిత్ వరుసగా 76, 70 పరుగులు చేసి జట్టును గెలిపించాడు.

ప్రస్తుతం రోహిత్, విరాట్ ఆడుతున్న విధాన& చూస్తుంటే.. అసలు వీరెందుకు టీ20లను వదిలేశారా అనిపిస్తోంది. అయితే, గత ఏడాది కొన్ని మ్యాచుల్లో వారి ఆటను చూశాక విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. ఫామ్ తాత్కాలికం.. క్లాస్ శాశ్వతం అనే నానుడి ఇప్పుడు రోహిత్, కోహ్లికి సరిగ్గా సరిపోతుంది. రోహిత్ వయసు మరో ఐదు రోజుల్లో 38 ఏళ్లకు చేరుతుంది. కోహ్లి వయసు ఇంకా 36 ఏళ్లే. ఇటీవల విరాట్ ఓ మాట అన్నాడు.. ఒలింపిక్స్‌లో టీమ్ ఇండియా ఫైనల్ కు చేరితే తాను ఆడేందుకు సిద్ధంగా ఉంటానన్నాడు. లాస్ ఏంజెలెస్ వేదికగా 2028 లో ఒలింపిక్స్ జరుగుతాయి. ఇందులో క్రికెట్‌కు చోటు దక్కిన సంగతి తెలిసిందే. అంటే మరో మూడేళ్లపాటు ఇదే ఫామ్‌ను కొనసాగిస్తూ వెళ్తానని కోహ్లి పరోక్షంగా చెప్పినట్లైంది.



ఇక రోహిత్ విషయంలో స్పష్టత లేదు. అతడు తన రిటైర్మెంటును వెనక్కి తీసుకోవడం అసాధ్యమే. ఎన్ని సాధించినా వన్డే ప్రపంచ కప్ గెలిస్తేనే. అసలైన మజా వస్తుందని ఇప్పటికే రోహిత్ తన మనసులోని మాట వెల్లడించాడు. అంటే, మరో రెండేళ్ల తర్వాత (2027) జరగబోయే వన్డే కప్ కోసం ఇప్పట్నుంచే రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇప్పుడు ఐపీఎల్‌లో వీరిద్దరి ఆటతీరు చూశాక..వచ్చే ఏడాది పొట్టి కప్ బరిలోకి దిగాలని కోరుకునేవారూ లేకపోలేదు.

# నా దేశభక్తిని శంకిస్తారా?

## - జావెలిన్ హీరో నీరజ్ చోప్రా ఆవేదన

తన దేశభక్తిని శంకించేలా కొందరు తప్పుడు విమర్శలు చేస్తున్నారని భారత జావెలిన్ హీరో నీరజ్ చోప్రా ఆవేదన వ్యక్తం చేశాడు. పాకిస్థానీ జావెలిన్ త్రో క్రీడాకారుడు అర్షద్ నదీమ్‌ను బెంగళూరులో జరగనున్న ఓ క్రీడా ఈవెంట్‌కు ఆహ్వానించడంపై విమర్శలు వెల్లువెత్తున నేపథ్యంలో నీరజ్ చోప్రా తాజాగా స్పందించారు. చోప్రా కూడా ఆర్మీకి చెందిన వ్యక్తి కావడం గమనార్హం. పహల్గామ్ దాడికి ముందే తాను ఈ ఆహ్వానాన్ని పంపించామని స్పష్టం చేశారు. తనపై, తన కుటుంబసభ్యులపై అకారణంగా ద్వేషం చిమ్మడం సరికాదని హితవు పలికాడు. వచ్చే నెలలో జరగనున్న ఈ ఈవెంట్‌కు అర్షద్ జావేద్‌కు ఆహ్వానం పంపించగా అతడు ఇప్పటికే తిరస్కరించాడు.




అయితే, పహల్గామ్ దాడి నేపథ్యంలో తనపై విమర్శలు ఎక్కువవడంతో నీరజ్ చోప్రా స్పందించాడు. నేను సాధారణంగా మితభాషిని. అయితే, తప్పు జరుగుతున్నప్పుడు మాత్రం మౌనంగా ఉంటానని అనుకోవద్దు. నా దేశ భక్తిని ప్రశ్నిస్తే మౌనంగా ఉండలేను. బెంగళూరులో జరగనున్న నీరజ్ చోప్రా క్లాసిక్ ఈవెంట్‌లో పాల్గొనాలంటూ అర్షద్ నదీమ్‌కు ఆహ్వానం పంపడంపై నెట్టింట ఎంతో చర్చ జరుగుతోంది. ద్వేషం చిమ్ముతున్నారు. నా కుటుంబంపై కూడా విమర్శలు ఎక్కుపెడుతున్నారు. ఒక క్రీడాకారుడిగా మరో క్రీడాకారుడికి నేను పంపించిన ఆహ్వానం ఇది. అంతకుమించి దీనికి మరే ప్రాధాన్యం లేదు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప క్రీడాకారులను భారత్‌కు రప్పించడమే ఎన్‌సీ క్లాసిక్ ఉద్దేశం. భారత్‌లో ప్రపంచస్థాయి క్రీడా ఈవెంట్లు నిర్వహించాలని నా లక్ష్యం. పహల్గామ్ ఘటనకు రెండు రోజుల ముందు అంటే.. సోమవారం ఈ ఆహ్వానాలు వెళ్లాయి. గత 48 గంటల్లో ఇన్ని పరిణామాలకు చోటు చేసుకున్నాక అర్షద్‌కు ఎన్‌సీ క్లాసిక్‌లో పాలుపంచుకునే ప్రశ్నే ఉదయించదు. నాకు నా దేశం, దేశ ప్రయోజనాలే ముఖ్యం. పహల్గామ్ దాడిలో ఆప్తులను పోగొట్టుకున్న వారందరికీ నా సంతాపం తెలియజేస్తున్నాను. వారికి మనశ్శాంతి దక్కాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. జరిగిన దానికి యావత్ దేశప్రజల మాదిరిగానే నేను కూడా ఎంతో మనోవేదన చెందాను, ఆగ్రహంతో ఉన్నాను. బాధితులకు న్యాయం దక్కుతుందని నమ్ముతున్నారు. ఇన్నేళ్లు ఎంతో గర్వంగా దేశం తరపున క్రీడల్లో పాలుపంచుకున్నాను. ఇప్పుడు నా వ్యక్తిత్వాన్ని, దేశభక్తిని ప్రశ్నించడం బాధ కలిగిస్తోంది. అకారణంగా నన్ను, నా కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్న వారికి వివరణ ఇచ్చుకోవాల్సి రావడం వేదన కలిగిస్తోంది. మేము చాలా సాధారణ వ్యక్తులం. కానీ నా గురించి కొన్ని చోట్ల తప్పుడు కథనాలు ప్రచురితమయ్యాయి. గతేడాది నా తల్లి తన మనసులోని మాటను వ్యక్త పరిస్తే ప్రశంసలు వెల్లువెత్తాయి. ఇప్పుడు అదే జనాలు ఆమెను ఆ ప్రకటనను దృష్టిలో పెట్టుకుని టార్గెట్ చేస్తున్నారు. అయితే, నేను మాత్రం ప్రపంచవేదికలపై భారత కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప చేసేందుకు కృషి చేస్తూనే ఉంటాను. జైహింద్.. అని ఓ ప్రకటన విడుదల చేశాడు.



## నిర్వచించలేని అనుబంధమది

ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. "నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడూ అని చెప్పలేను" అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. "ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తోపాటు నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటుందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయి" అని సమంత తెలిపారు.

## ప్రాజెక్టు 11తో బెల్లంకొండ




టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా ఇపుడు పలు సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ చిత్రాల్లో భైరవం, టైసన్ నాయుడు చిత్రాలు దాదాపు పూర్తి కావచ్చాయి. ఇక ఈ సినిమాలు కాకుండా తననుంచి ఉన్న మరో చిత్రం.. కెరీర్ 11వ సినిమా ఉంది. దర్శకుడు కౌశిక్ పగళ్ళపాటి తెరకెక్కిస్తున్న చిత్రంతో అనుపమ పరమేశ్వరన్ మరోసారి బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తో జోడీ కడుతోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి ఇపుడు మేకర్స్ డేట్‌ని ఫిక్స్ చేశారు. ఏప్రిల్ 27న సినిమా ఫస్ట్ లుక్‌ని విడుదల చేస్తున్నట్టుగా అనౌన్స్ చేసేసారు. మరి ఈ చిత్రంలో యంగ్ హీరో ఎలా కనిపిస్తాడో చూడాలి. ఈ చిత్రం కోసం ఇద్దరు సంగీత దర్శకులు సామ్ సి ఎస్, అలాగే చైతన్ భరద్వాజ్ వర్క్ చేస్తుంటే.. షైన్ స్క్రీన్ సినిమాస్ నిర్మిస్తోంది.

## బ్లో అప్

దీపికా పిల్లి



## ఓటీటీకి వచ్చేశారు

లేటెస్ట్‌గా మన టాలీవుడ్ అందించిన సాలిడ్ హిట్ చిత్రాల్లో యంగ్ హీరోస్ నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్‌ల కలయికలో దర్శకుడు కళ్యాణ్ శంకర్ తెరకెక్కించిన చిత్రం "మ్యాడ్ స్క్వేర్" ఒకటి. యువతను ఎంతగానో అలరించిన చిత్రం భారీ వసూళ్లు కూడా అందుకుంది. ఈ సినిమా థియేటర్లు రన్ తర్వాత ఇపుడు ఫైనల్‌గా ఓటీటీలో రిలీజ్‌కి వచ్చేసింది. ఓటీటీ హక్కులు దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. మరి అందులో నేటినుంచి సినిమా పాన్ ఇండియా భాషల్లో ఎంటర్‌టైన్ చేసేందుకు వచ్చేసింది. సినిమా చూడాలనుకునేవారు నెట్ ఫ్లిక్స్‌లో ట్రై చేయవచ్చు. ఇక ఈ సినిమాకి సితార ఎంటర్టైన్మెంట్స్ అలాగే ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ వారు నిర్మాణం వహించారు.




## సెప్టెంబరు 25నే తాండవం



నందమూరి బాలకృష్ణ నుంచి రానున్న లేటెస్ట్ చిత్రం "అఖండ 2 తాండవం". దర్శకుడు బోయపాటి శ్రీను ఈసారి పాన్ ఇండియా ఆడియెన్స్‌ని తాండవం ఎత్తించేందుకు రెడీ చేస్తున్నాడు. భారీ హైప్ సెట్‌చేసుకున్న సినిమా షూటింగ్ శరవేగంగా పక్కా ప్లానింగ్‌తో దూసుకెళ్తోంది. నేడు దర్శకుడు బోయపాటి శ్రీను పుట్టినరోజు కావడంతో మేకర్స్ పవర్ఫుల్ విషెస్ తెలిపారు. అయితే ఇదే విషెస్‌తో గత కొన్ని రోజులు నుంచి వినిపిస్తున్న అఖండ 2 రిలీజ్ రూమర్స్‌కు చెక్ పెట్టేసారు. సినిమా సెప్టెంబర్ రేస్‌నుంచి వచ్చే ఏడాది సంక్రాంతికి వెళ్లినట్టుగా పలు రూమర్స్ వినిపించాయి కానీ ఇపుడు దీనిపై క్లారిటీ వచ్చేసింది. ఆ రూమర్స్‌లో నిజం లేదని సెప్టెంబర్ 25నే దసరా కానుకగా థియేటర్స్‌లో అఖండ 2 రాబోతుందని కన్ఫర్మ్ చేసేసారు. సో ఆ రూమర్స్‌లో ఎలాంటి నిజం లేదని చెప్పొచ్చు.



## డ్రాగన్‌లో శృతి ఐటెమ్?

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడు. సినిమాకు 'డ్రాగన్' టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. ఇక పీరియాడిక్ కథగా తెరకెక్కుతున్న సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటించబోతున్నట్టు తెలుస్తోంది. అయితే, తాజాగా సినిమాకు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ వార్త సినీ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో అందాల భామ శ్రుతి హాసన్ కూడా కనిపిస్తుందట. అయితే, ఆమె కేవలం ఓ ఐటెం సాంగ్‌లో మాత్రమే కనిపించనుందని తెలుస్తోంది. ప్రశాంత్ నీల్ చిత్రాల్లో పాటలకు ప్రాధాన్యత ఇవ్వడు. కథలో భాగంగా అవి వస్తుంటాయి. అయితే, డ్రాగన్ చిత్రంలో మాత్రం ఎన్టీఆర్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఓ ఐటెం సాంగ్‌ను ప్లాన్ చేస్తున్నాడట. ఇక దీని కోసం శ్రుతి హాసన్‌ను తీసుకోవాలని ఆయన ఆలోచిస్తున్నాడట. నిజంగానే ఎన్టీఆర్ కోసం ప్రశాంత్ నీల్ శ్రుతి హాసన్‌ను ఐటెం సాంగ్‌లో తీసుకుంటాడా అనేది వేచి చూడాలి.

## రాజశేఖర్ రబ్బరుబాల్

యాంగ్రీ స్టార్ రాజశేఖర్ ప్రస్తుతం ఓ సాలిడ్ కమ్ బ్యాక్ ఇవ్వాలని గట్టిగా ప్రయత్నిస్తున్నాడు. దీని కోసం మంచి స్కోప్ ఉన్న పాత్రలతో పాటు హీరోగానూ తనకు ఏదైనా పర్ఫెక్ట్ కథ తగలాలని వెయిట్ చేస్తున్నాడు. అయితే, ఆయన తాజాగా ఓ చిత్ర హక్కులను దక్కించుకున్నట్టు తెలుస్తోంది. తమిళంలో గత ఏడాది రిలీజ్ అయిన 'లబ్బర్ పందు' చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. క్రికెట్ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామా చిత్రమిది. ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. దీంతో ఇప్పుడు ఈ సినిమా రీమేక్ రైట్స్‌ను రాజశేఖర్ దక్కించుకున్నారట. సినిమాలో జీతూ పాత్రలో రాజశేఖర్ నటించాలని చూస్తున్నాడట. ఇక మరో యంగ్ హీరో కోసం ఆయన అన్వేషణ సాగిస్తున్నట్లు తెలుస్తోంది. అటు సినిమాను హ్యాండిల్ చేసే డైరెక్టర్ కోసం కూడా రాజశేఖర్ వెతుకుతున్నట్లు సినీ సర్కిల్స్ టాక్. అయితే, ఈ సినిమా ఇప్పటికే ఓటీటీలో అందుబాటులో ఉంది. మరి ఈ చిత్రాన్ని రీమేక్ చేసి తిరిగి థియేటర్లలో రిలీజ్ చేస్తే ప్రేక్షకులు ఎంతమేర ఆదరిస్తారు అనేది పెద్ద ప్రశ్న.

